విజేత
శనివారం-27-మార్చి-2026

# అడుగడుగున అక్రమాలు అడ్డగోలు నిర్మాణాలు

అధికార పార్టీ నాయకుడి..ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణం

నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులకు అంతస్తులు

అనుమతులు లేకున్నా అడిగేవారేరి

సిబ్బంది అండతోనే అక్రమ కట్టడాలు

అధికారుల మౌనంపై అనేక అనుమానాలు

నోటీసులు ఇచ్చిన..యతేచ్ఛగా నిర్మాణం పనులు

మండల టౌన్ ప్లానింగ్ పనితీరుపై తీవ్ర విమర్శలు

**విజేత చేవెళ్ళ :** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం'.ఇది పంచాయతీ రాజ్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట.కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. అనుమతులు ఇచ్చి వదిలేస్తున్నారు. కానీ అనుమతి పొందిన నిర్మాణదారుడు అనుమతులకు విరుద్ధంగా సెల్లార్లు, అదనపు అంతస్తులతో చెలరేగిపోతున్నా.ఆ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదు చేసినా.ఒత్తిడి తెచ్చినా. కేవలం నోటీసులతో సరిపెడుతున్నారే తప్ప.ఆపై చర్యలకు వెళ్లడం లేదు. ఇదే సమయంలో సదరు షోకాజ్ అందుకున్న నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు కొందరు అధికారులు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే నోటీసులు ఇచ్చాము, తరువాత చర్యలు తీసుకుంటాం అని స్థానిక పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

**అధికార పార్టీ నేత ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణం !**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగరగూడా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, అధికారపార్టీకి చెందిన స్థానిక వ్యక్తి గ్రామపంచాయతీ నుంచి జీ+2 అంతస్తులు నిర్మాణానికి అనుమతులు పొంది ఏకంగా ఐదు, ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ నుంచి గ్రౌండ్ ప్లస్ 2 అంతస్తులకు అనుమతి పొందిన యజమాని, దానికి బదులుగా అక్కడ సెల్లార్‌తో పాటు ఐదు, ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు క్షేత్ర స్థాయిలో పరీక్షించిన తర్వాత రూపొందించిన నివేదికలో పేర్కొన్నారు. పై అంతస్థుల నిర్మాణానికి హెచ్ ఎం డి ఏ నుంచి అనుమతి పొందాల్సి ఉన్న దాన్ని విస్మరించి అక్రమ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఒక నిర్మాణం రాత్రి రాత్రే జరగదు. రోజుల తరబడి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా..అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సి ఉన్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తూ, ముడుపుల మత్తులో పడి నిబంధనలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు పాతరేస్తున్నారు. పైగా నోటీసులు ఇచ్చిన నిర్మాణాల జోలికి కూడా వెళ్లకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖ టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రజలు సర్వత్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇవే కాకుండా షాబాద్ మండలపరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతమైన హైతాబాద్, చందనవెల్లి, నాగరగూడా గ్రామపంచాయతీలలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలను చేపట్టారు. ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా.ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**రాజకీయ నాయకులకు నిబంధనలు వర్తించవా**

స్థానిక జీ+2 అంతస్తుల నిర్మాణాలే జరిగే చోట ఐదు, ఆరు అంతస్తుల మేర అందులో ఎలాంటి కనీస సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదకర స్థాయిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. సామాన్యుడు చిన్నగా సెట్‌బ్యాక్ ఉల్లంఘన జరిపితే చర్యలు తీసుకునే



అధికారులు. రాజకీయ నాయకులు, బడా బాబుల నిర్మాణాల జోలికి మాత్రం వెళ్లడం లేదని, రాజకీయ నాయకులకు నిబంధనలు వర్తించావా. అంటూ సామాన్యుడు ప్రశ్నిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను నిగ్గు తేల్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శివార్ వెంకటాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలిపేలా కృషి చేస్తా



మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్

**విజేత గజ్వేల్:** అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ తెలిపారు. గురువారం మర్కూక్ మండల పరిధిలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.4 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మండలసర్పంచ్ ల పోరం అధ్యక్షుడు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్యముదిరాజ్ మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జెడ్పీటీసీ రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, లతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ శివార్ వెంకటాపూర్‌ను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలిపేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలోఉపసర్పంచ్ మానస ప్రకాష్ గ్రామ కార్యదర్శి నవ్య,పాలకవర్గ సభ్యులు యాదమ్మసత్యనారాయణ,పర్వతలు, కిష్టయ్య దయానంద్ మహేష్, కుమార్ నాగరాజు రాజు, జహంగీర్, కర్ణాకర్ ప్రవీణ్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే ఉపేక్షించేది లేదు

మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం వికారాబాద్ కూరగాయల మార్కెట్(బీట్లు )ను వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల. శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయలు విక్రయించడానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కూరగాయల ధరల పట్టికను క్రయ విక్రయాలను మార్కెట్ కమిటీ సిబ్బందికి తెలిపాలని ఈ సందర్బంగా వెజిటేబుల్ మార్కెట్ కమిషన్ దారులకు కొన్ని



ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది.అందులో భాగంగా ప్రతి రైతుకు మంచి ధర వచ్చే విధంగా సహకరించాలని, ముట్టిలు, హమాలీ వ్యవస్థ పూర్తిగా తొలగిస్తున్నామని మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా తమ వ్యాపారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ మాత్రమే తీసుకోవాలని అన్నారు. ప్రతి విక్రయానికి సంబంధించిన తడ్ పట్టి (రసీదు ) తప్పకుండా రైతులకు ఇవ్వాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కమిషన్ దారుల లైసెన్స్ లు రద్దు చేయబడతాయని రైతులు లాభపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.కూరగాయల బజార్లో త్వరలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ మార్కెట్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టారెడ్డి , కమిషన్ ఏజెంట్ లు మార్కెట్ కమిటి కార్యాలయ సిబ్బంది రాజు, ఆనంద్, రవి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.ద

## సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్



**విజేత:జయశంకర్ భూపాలపల్లి:** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి పార్ట్ జిల్లా కార్యదర్శి...మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ పార్టీ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందు క్రాంతి, బందు సుజాత, స్వాతి , తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో సంత వేలంపాట



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహించబడే కూరగాయల సంత వేలం పాట 28/3/2026 శనివారం రోజున ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వేలంపాటలో ప్రజలు పాల్గొని వేలంపాట కైవసం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాట్ల విజయ- రవీందర్ కార్యదర్శి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గుడి పహాడ్ గ్రామం లో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ కుమ్మరి సాంబయ్య..

జయశంకర్ భూపాలపల్లి

జిల్లా మొగుళ్లపల్లి మండలం గుడిపహాడ్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో సర్పంచ్ కుమ్మరి సాంబయ్య . ఉప సర్పంచ్ బుర్ర సమ్మయ్య ముఖ్య అతిథులుగా పాల్గొనిఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్స్ ని ఎన్నుకొని మీటింగు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య లక్ష్మి మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యముఅంగన్వాడీ కేంద్రంలో జరిగే సేవలు గూర్చి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, 1000 రోజుల ప్రాముఖ్యత గురించి ఆరోగ్య



సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు కిశోర బాలికలకు చిక్కి ప్యాకెట్స్ , ఇమినైజేషన్ ,పూర్వ ప్రాథమిక విద్య ,విషయాల గూర్చి చర్చించుకోవడం జరిగింది. సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు,పెద్దలందరూ అంగన్వాడీ స్థలం కోసం చర్చించుకోవడం జరిగింది.ఈ కమిటీకి చైర్మన్గా సర్పంచ్ కుమ్మరి సాంబయ్య కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ ఉంటారు.మొత్తం 11 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గర్భిణీలు ,బాలింతలు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల తల్లులు ,కిశోర బాలికలు,, అంగన్వాడి టీచర్ పద్మ, వివో సభ్యులు ఆశా వర్కర్ , సునీత,ఆయా,తల్లులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఅందజేత

మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామస్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్

**విజేత గజ్వేల్:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వడ్డరి ఎల్లయ్య కు 20000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన చెక్కును మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ ,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,తో కలిసి బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మానస ప్రకాష్ వార్డ్ సభ్యులు పర్వతలు, మహిపాల్,కిష్టయ్య దయానంద్ మహేష్, కుమార్ నాగరాజు రాజు, జహంగీర్,రాజు కర్ణాకర్, మహేష్ కుమార్



యాదగిరి

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు.., వదంతులను నమ్మవద్దు..

వదంతులు ప్రచారం చేసిన, ఇంధనాన్ని అక్రమంగా నిల్వచేసిన కఠిన చర్యలు తప్పవు..

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..




**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నట్లు సోషల్ మీడియా, ఇతర మార్గాల ద్వారా వదంతులు ప్రచారం అవుతున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేదని, పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణంగా కొనసాగుతోంది అన్నారు. ప్రజలు వదంతులను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదా నిల్వచేయడం చేయవద్దని సూచించారు. ఇలాంటి చర్యలు ఇతరులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేసే వారిపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సమాచారాన్ని గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ కంట్రోల్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేయకూడదని సూచించారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇప్పలపల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రభంజనం..

గురుకుల సీటు సాధించిన విద్యార్థులను సన్మానించి బుక్స్ పంపిణీ చేసిన వార్డు సభ్యులు..

పాఠశాల ఉపాధ్యాయురాలు కి శాలువాతో ఘనంగా సన్మానం...



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇప్పలపల్లిలో గురుకుల టీజి సెట్ 2026 5వ తరగతి ప్రవేశ పరీక్షలో మన స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయగా నిమ్మతి తనుష్ మడికొండ బాయ్స్ హన్మకొండ, తోడేటి శ్రీవిద్య గర్ల్స్ హాస్టల్ రఘునాథ్ పల్లి ,కొంద్ర వర్షిత గర్ల్స్ హాస్టల్ చిట్యాల, ముగ్గురు విద్యార్థులు సీటు పొందారు. వీరిని అభినందనలు తెలియజేస్తూ ఉన్నత విద్యకై ఇంగ్లీష్ డిక్షనరీస్ మరియు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది వీరికి చదువు చెప్పిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. జ్యోతి మేడం ని, విద్యారులను 1వ వార్డు మెంబర్ దూడపాక శ్రీధర్ మరియు 6వ వార్డు మెంబర్ దూడపాక శ్రీకృష్ణ ప్రశంసించి సన్మానించడం జరిగింది.రాబోయే రోజుల్లో ప్రాథమిక పాఠశాలను కాపాడుకోవడానికి గ్రామంలో ఉన్న పిల్లలు ప్రవేట్ స్కూల్ కి వెళ్ళకుంట గ్రామస్తులకు చెపుతామని చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అఖిల, లలిత, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాట్రపల్లి గ్రామంలో సీసీ రోడ్ శంకుస్థాపన మరియు హైమాస్ట్ లైట్లు ప్రారంభం

బి కొండయ్య



**విజేత కృష్ణ :** మక్తల్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ ఎంపీ నిధులతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులు చేయబడినవి అని ఇందులో భాగంగా 232 మీటర్ల సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతుల మీదుగా సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా, ఇటీవల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు కూడా ఈరోజు బి. కొండయ్య గారి చేతుల మీదుగా ప్రారంభించి, గ్రామానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ గంటా బాలరాజు, నారాయణరెడ్డి, ఓబులేష్, భూత్పూర్ కురువ హనుమంతు, బ్యాటరీ రాజు, బీజేపీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాట్రపల్లి గ్రామ ప్రజలు పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ కి గ్రామ అభివృద్ధికి సహకారం చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గీతా కార్మికున్ని పరామర్శించిన టిఆర్పి మండల అధ్యక్షులు బోనగీరి రాజేష్ పటేల్..



**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం, పర్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గత రెండు రోజుల క్రితం ఎర్ర తిరుపతి వయసు,, (40) తాటి చెట్టు దిగుతున్న సమయంలో మోకుజారి కిందపడడంతో తీవ్ర గాయాలు కాగా ఆయనను చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు మళ్లీ మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని లాస్య ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న మొగుళ్ళపల్లి టిఆర్పి పార్టీ మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్, పర్లపల్లి గ్రామ యువజన అధ్యక్షుడు, కాశెట్టి రాజేష్ హాస్పిటల్ కి వెళ్లి తిరుపతిని పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. మరియు తెలంగాణలో గీతా కార్మికులు రోజు రోజుకి తాటి చెట్లు ఎక్కుతూ కింద పడుతూ మరణిస్తున్నారని వీరి భద్రత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్





**విజేత: పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవల నిర్వహణను పరిశీలించి ప్రజలకు అందుతున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆప్తమాలజిస్ట్ సేవలు అందిస్తూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.. ఆశా వర్కర్ల ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వైద్యుల వద్దకు తీసుకురావాలని సూచించారు.. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఆరోగ్యక పరిస్థితిని పెరుగుపరచాలని పేర్కొన్నారు ..క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన రోగులను ఉన్నత వైద్య సేవల కోసం ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు..ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట్ పీహెచ్సీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చొరవతో సిఎస్సి గా అప్గ్రేడ్ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని దీనికి తెలంగాణ వైద్య పరిషత్ సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ షర్ఫుద్దీన్, హెచ్ఈఓ యాదయ్య, సూపర్వైజర్ రమణంబాయి, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, డాక్టర్లు సునీల్, కవిత, వసంత ఇతర స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడానికి యువత ముందుకు రావడం అభినందనీయం






సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండడం గొప్ప అనుభూతి

సంగారెడ్డి పట్టణ సీఐ రామ నాయుడు

గొల్లపల్లి ప్రశాంత్ వర్ధంతి సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమం

**విజేత,సంగారెడ్డి :ప్రతినిధి :** ప్రాణప్రతిలో ఎంతోమంది రక్తం అందక మృతి చెందుతున్నారని, ఆపద సమయంలో మనం ఇంకొకరికి రక్తదానం చేయడం నిజంగా అభినందనీయమని సంగారెడ్డి పట్టణ సీఐ రామునాయుడు అన్నాడు. ఈరోజు సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తనయుడు గొల్లపల్లి ప్రశాంత్ మూడవ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి పట్టణ సీఐ రామనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు కుటుంబం సమాజం పట్ల బాధ్యతగా కలిగి ఉండడం నిజంగా గొప్ప విషయమని పేర్కొన్నారు. తన కుటుంబంలో జరిగిన ఇంతటి విషాదం మరో కుటుంబంలో జరగకుండా ఆయన కుమారుని వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమంది అభాగ్యులకు రక్తాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నేటి కాలంలో రక్తదానం మహాదానంగా నిలుస్తుందన్నారు. రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తున్నారు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరోకరికి ప్రాణదానం చేసినవారవుతారన్నారు . రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒక్కటేనన్నారు. సకాలంలో రక్తం అందక అనేక మంది చనిపోతున్నారన్నారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేయడానికి అనేక మంది అపోహాల బారిన పడుతున్నారన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని అందుకోసం యువత ముందు బాగాన నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ =మీా డాక్టర్ ఆంజనేయులు, ప్రొపెసర్ డాక్టర్ అనిల్,గొల్లపల్లి జయరాజు కుటుంబ సభ్యులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రమేష్ గౌడ్, రాజయ్య, మురళి, సతీష్, లక్ష్మణ్,బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జాయింట్ సెక్రెటరీగా వేముల కిరణ్ గౌడ్ ఎన్నిక..



**విజేత:మొగుళ్ళపలి ్ల:** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ జాయింట్ యాక్షన్ కమిటీ డివిజన్ జాయింట్ సెక్రెటరీగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన వేముల కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ సమ్మెలో భాగంగా ఆయనను నియమించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వేముల కిరణ్ గౌడ్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన యూనియన్ నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు.

## పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా...

బడా బాబులకు,రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు...

షటర్లు వేసుకున్న వారిని వదిలేసి తోపుడుబండ్ల వాళ్ళని తొలగిస్తారా..

సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి...






**అమీన్పూర్ విజేత :** పేదలకు ఒక న్యాయం,పెద్దలకు ఒక న్యాయమా అని మున్సిపల్ అధికారుల తీరుపై సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి మండిపడ్డారు.బడా బాబులకు, రాజకీయ నాయకులకు మున్సిపల్ అధికారులు కొమ్ముకాస్తున్నారని అన్నారు.మండే మార్కెట్లో పేదలు వేసుకున్న తోపుడుబండ్ల దుకాణాలను తొలగించడం దుర్మార్గమన్నారు.ప్రభుత్వ స్థలాలు,చెరువులు,కుంటలలో నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు.రాజకీయ నాయకులు,అధికారుల అండదండలు ఉన్న వారిని పకడ్బందీగా షటర్లు వేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని వదిలిపెట్టి,కూటి కోసం కుటుంబం పోషణ కోసం ఎవరి మీద ఆధారపడకుండా తోపుడు బండ్లు పెట్టుకొని,మామూలు పరిదలు కట్టుకొని బతుకు వీడుస్తున్న చిరు వ్యాపారుల పై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపించారని విమర్శించారు.చిరు వ్యాపారు దుకాణాలను తొలగించిన అధికారులు,డబ్బాలు వేసుకుని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్న వాటినెందుకు తొలగించలేదు సమాధానం చెప్పాలని మున్సిపల్ అధికారులను ఆయన ప్రశ్నించారు.

## మామిడి సీజన్ కి మౌలిక వసతులు కల్పిస్తాం.

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** వ్యవసాయ మార్కెట్ కమిటీ గడ్డి అన్నారం మామిడి సీజన్ సన్నాహక సమావేశము గురువారం బాటసింగారం మార్కెట్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు, వ్యాపారులు బాగుంటేనే మార్కెట్ బాగుంటుందని, రైతులకు, వ్యాపారులకు మామిడి సీజన్ లో ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య సమస్యలు ఏర్పాడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని, రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు ముఖ్యంగా టాయిలెట్స్, మంచినీటి ఏర్పాటు, మామిడి సీజన్ లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు రోడ్డు మరమ్మతులు కూడా చేస్తున్నామన్నారు. ఈసారి 20 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మామిడి పండ్లను మక్క పెట్టడానికి వాడే రసాయనిక పదార్థాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఇలాంటి రసాయన పదార్థాలు వాడేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. మే మొదటి వారంలో కోహెడలో మార్కెట్ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారీ, సెక్రటరీ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ అధికారి అఖిల్, ఫైర్ ఇన్స్పెక్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ సభ్యులు అంజయ్య, రఘుపతి, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, జైపాల్, రైతులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ రుణాలు అందించాం

పిఎసిఎస్ రాచకొండ మైలారం సెక్రటరీ బి.ధనరాజ్.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారంలో పిఎసిఎస్ రాచకొండ మైలారం సర్వసభ్య సమావేశము గురువారం సంఘ పర్సనల్ ఇంచార్జ్ ఆదేశాల మేరకు సాకారం జూనియర్ అసిస్టెంట్ ఇబ్రహీంపట్నం సర్కిల్ స్పెషల్ ఆఫీసర్ మనోజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్డిసిసిబి డీజీఎం కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో వచ్చిన రైతులు కొత్త సభ్యత్వాలు స్వీకరణ చేశారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరంలో క్రాప్ లోన్స్ దీర్ఘకాలిక రుణాలు ప్రతి ఒక్కరికి దరఖాస్తు చేసుకున్న రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నవీన్ కాంత్ రెడ్డి, సంఘ సెక్రెటరీ బి.ధనరాజ్, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతీగపాడులో 'వడ్డి ' పర్యటన




**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు పెంటపాడు మండలం ఆకుతీగపాడు లో గురువారం పర్యటించారు. తొలుత ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త దాసం బుల్లియ్య నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షు లు కైగాల శ్రీనివాసరావుతో పాటు వైసీపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, వీరబత్తుల సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీను, చింతల నాగర దాసం, జాలపర్తి నాగేషు, పెనుకుదురు రామదాసు, కునుకు పుల్లయ్య, వింజమూరి శ్రీనివాస్, గోక వెంకటేశ్వరావు, మకరాజు సతీష్, అశోక్ రాజు, రమేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి, కె. చిన్న మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపవరంలో పోలీసుల కార్డన్ సెర్చ్

మారణాయుధాలు, 70 ద్విచక్ర వాహనాలు స్వాధీనం




**విజేత గణపవరం :** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో పోలీసులు తెల్లవారుజామున భారీ స్థాయిలో 'కార్డన్ సెర్చ్' తనిఖీలు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ విస్తృత తనిఖీలు చేపట్టారు. అడిషనల్ ఎస్పీ నిరంజన్, డీఎస్పీ హనుమంతురావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్లో 30 మంది ఉన్నతాధికారులు, దాదాపు 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని, అనుమానిత ఇళ్లను జల్లెడ పట్టారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనాలతో పాటు భారీగా మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 70 ద్విచక్ర వాహనాలు,23 గొడ్డళ్లు, 11 గడ్డపారలు,ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వ్యసనాలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గానీ, డీఎస్పీకి గానీ సమాచారం అందించాలని కోరారు.

## ఉపతహశీల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్లు..



**విజేత మామడ:** మండల ఉప తహసీల్దార్ గా ఇటీవల బదిలీపై పద్మావతినీ మండలంలోని ఆయా గ్రామాల చౌకధరల దుకాణ డీలర్లు గురువారం రోజున కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.కాగా ఇది వరకు మండల డిటి గా విధులు నిర్వర్తించిన సంతోష్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఉపతహసీల్దార్ ను కలిసి ప్రజాపంపిణీ లోని పలు అంశాలపై చర్చించారు. అధ్యక్షులు షేక్ మౌలానా , కార్యదర్శి రామగౌడ్, కోశాధికారి చిన్నయ్య ,సువర్ణ మధుకర్ రెడ్డి , అనిత శశికాంత్ రెడ్డి తదితరులున్నారు.

## పుకార్లను నమ్మవద్దు.. పెట్రోల్ నిల్వలు నిండుగా ఉన్నాయి

ఎస్ ఐ జయబాబు



**విజేత టి. నర్సాపురం :** జిల్లాలో పెట్రోల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడా కొరత లేదు. కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.?ఎవరైనా అక్రమంగా ఇంధనాన్ని నిల్వ చేసినట్లు తెలిసినా లేదా కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా వెంటనే 9440796676.. 9550351100 నంబర్కు సమాచారం అందించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, వాస్తవాలను మాత్రమే ఇతరులకు చేరవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సౌభాగ్య డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**విజేత,కొయ్యలగూడెం :** పోలవరం నియోజకవర్గం కోయిలగూడెం టౌన్లో సౌభాగ్య డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హాజరయ్యారు. ఆసుపత్రిని ప్రారంభించి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించడం ఆనందదాయకమని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి మేఘాలాదేవి,పోలవరం అసెంబ్లీ మైనారిటీ అధ్యక్షులు సిద్దు,కూటమి నాయకులు, డాక్టర్లు, డెంటల్ చెక్అప్ చేయించుకొని సేవలను వినియోగించుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామికి భక్తుల వెండి కిరీటాల సమర్పణ

కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక సేవలు చేసిన దాతలు



**విజేత,పోలవరం :** తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా వాస్తవులైన కునిరెడ్డి ప్రసాద్ రావు, రత్న కుమారి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు.అలాగే పోలవరం జిల్లా పట్టిసీమ గ్రామానికి చెందిన కొల్లూ సత్యనారాయణ దంపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇరు కుటుంబాలు కలిసి కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో సేవలు సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి అమ్మవారికి ఒక్కొక్కరికి 1 కిలో వెండితో తయారు చేసిన కిరీటాలను సమర్పించారు.భక్తుల ఈ దానం దేవాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గతంలో కూడా వీరు స్వామివారికి 1 కిలో 300 గ్రాముల వెండితో కిరీటం, పాదాలను సమర్పించారు.భక్తి భావంతో చేసిన ఈ సేవలు అందరి ప్రశంసలను పొందుతున్నాయి.దేవస్థాన అధికారులు భక్తుల సేవలను అభినందించారు.స్వామివారి ఆశీస్సులతో తమ సేవలను కొనసాగిస్తున్నట్లు దాతలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచింది.

## నాడు బ్యాంకుల ముందు నేడు బంకుల ముందు

నాటి నోట్ల రద్దు కాలాన్ని గుర్తు చేసిన నేటి రోజులు.



**విజేత .బుట్టాయగూడెం :** ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధ నేపథ్యంలో వచ్చిన వదంతుల కారణంగా పెట్రోల్ బంకుల వద్ద ప్రజానీకం బారులు తీరింది. నేటి పరిస్థితులను చూస్తుంటే నాటి నోట్ల రద్దు కాలాన్ని గుర్తు చేస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరియు పెట్రోలియం సంస్థలు తమ వద్ద 8 నుండి 10 వారాల వరకు సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్న సామాన్య ప్రజానీకం ఆ మాటలను పెడచెవిన పెడుతున్నాయి. వదంతులు వ్యాపించినంత తొందరగా నిజాన్ని తెలుసుకోలేక పోతున్నారు. రోజుకు సరాసరి 1000 నుండి 1500 లీటర్లు అమ్మే పెట్రోల్ బంకులు ఇవాళ ఒక్క రోజే నాలుగు వేల నుండి 5000 లీటర్లు విక్రయించాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో గమనించవచ్చు. యుద్ధం కారణంగా సరఫరా ఆగిపోతుందని,ధరలు పెరిగిపోతున్నాయనే భయాన్ని ప్రజలలో ఉన్నంత వరకు ఈ పరిస్థితులు తప్పవని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## ఏసీబీ వలలో ఎస్సై అశోక్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు





**విజేత మామడ:** మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై అశోక్ అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని, ఏసీబీ (అంటీ కరప్షన్ బ్యూరో) అధికారుల వలలో పడిన ఘటన సంచలనంగా మారింది. గురువారం జరిగిన ఈ ఆపరేషన్‌లో, ఎస్సై అశోక్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుని వివరాల ప్రకారం, ఓ రియల్టర్‌కు సంబంధించిన వ్యవహారంలో మధ్యవర్తిత్వం చేసేందుకు ఎస్సై అశోక్ నలభైవేల రూపాయల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. అనంతరం బేరసారాల తర్వాత ఇరవైవేల రూపాయల ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు, ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పథకం ప్రకారం ఉచ్చుపన్ని లంచం స్వీకరిస్తున్న సమయంలో ఎస్సైను పట్టుకున్నారు. ఘటనతో మామడ పోలీస్ స్టేషన్‌పై ప్రజల్లో తీవ్ర చర్చ మొదలైంది. ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే అవినీతికి పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏప్రిల్ 4న సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్

కౌన్సిలర్లకు సన్మానం

సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యోసబోయిన సాంబయ్యయాదవ్



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో గురువారం జిల్లా బాధ్యులుగా ఆకునూరి సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు యెషబోయిన సాంబయ్య యాదవ్ ముఖ్య అతిదులుగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో మన సామజిక వర్గం వైపు రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తుందన్నారు. దానికి కారణం మనలో వస్తున్న ఐక్యత, మార్పు వలన గ్రామీణ ప్రాంత ప్రజల లో వచ్చిన మార్పు పట్ల బహుజనుల ఏకం కావాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక,సామజిక, రాజకీయ రంగాలలో ఎలా ముందుకు పోవాలని వారికీ తెలియజేశారు. వచ్చేనెల ఏప్రిల్-శ4- 2026 శనివారం రోజున భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్లో నూతంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు సామజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో జరుగుసన్మాన కార్యక్రమానికి హాజరై అన్ని కుల సంఘాలు విజయవంతం చెయ్యగలరని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్, జేఏసీ జిల్లా కన్వీనర్ పైడిపెల్లి రమేష్, జిల్లా నాయకులు జోగుల సమ్మయ్య, రఘు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు దేవ్ సింగ్, గౌడ సంఘం నాయకులు బూర రమేష్ గౌడ్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు చొల్లేటి బ్రహ్మ చారి, రజక సంఘం జిల్లా నాయకులు పసునూటి శంకర్, రాదాడి దేవేందర్ తదితరులు తరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వరకు మెట్రో రైలు విస్తరణకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్




**విజేత,సంగారెడ్డి ప్రతినిది :** రాష్ట్ర అసెంబ్లీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని ముఖ్యమంత్రి గతంలో చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు మెట్రో సేవలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండటంతో నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడ నివసిస్తూ హైదరాబాద్‌కు రోజువారీ రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ చేపడితే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా మదీనాగూడ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జరుగుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. 2026 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతుండటంతో ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజల కోసం ప్రగతి కోసం తెలుగుదేశం తోట సీతా రామలక్ష్మి...






**విజేత భీమవరం :** భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పట్టణ 8,9,14,24,26,35 వార్డులలో నూతనంగా నిర్మించిన టిడిపి జెండా స్థూపాలను ప్రారంభించి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజల కోసం ప్రగతి కోసం మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 వసంతాలు పూర్తిచేసుకుని 44వ సంవత్సరంలో అడిగేడుతున్న సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ వార్డులలో ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగ వేడుక ఘనంగా నిర్వహించుకుంటున్నామని ప్రతి చోటా టిడిపి జెండా ఎగరాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రాంతీయ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి అనేక సంస్కరణలతో ప్రజలల రాజకీయ చైతన్యం తెచ్చారని ప్రతి గ్రామంలోనూ వార్డులలోనూ టిడిపి జెండా స్థూపాల వద్ద టీడీపీ జెండా పండుగ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎఏంసి చైర్పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కోరారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం రూపొందించిన తెలుగుదేశంపార్టీ దేశ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తేనే అంతిమ ఫలితాలు పొందగలమన్నారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ వల్ల తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపథంలో నడుస్తున్నాయని తెలిపారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ మార్చి 29 తేదీన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమవరం పట్టణంలోని 39 వార్డులలో జండా స్థూపాల వద్ద టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు 8,9,14,24,26,35 వార్డులలో నూతన జెండా స్థూపాలను ప్రారంభించి టిడిపి జెండా ఆవిష్కరించమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మేరగాని నారాయణమ్మ ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు వివిధ కార్పొరేషన్స్ డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య చెరుకుపల్లి సంతోష్ కుమార్ ఎండి షబీనా భీమేశ్వర దేవస్థానం చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు మాజీ కౌన్సిలర్లు ఎండి నౌషాద్ చల్లబోయిన సుబ్బారావు బొక్క చంద్రమోహన్ గుడూరి రామకృష్ణ విజ్జురోతు రాఘవలు మైలబత్తుల ఐజాక్ బాబు టిడిపి నాయకులు పాల రామదాసు పివిటి కొత్తపల్లి అప్పలరాజు మాస్టర్ గూడూరు సుబ్బారావు పాల రామకృష్ణ దైవాల రమేష్ మరపట్ల శ్యాంబాబు గంధం రాధా గుల్లంకి శ్రీలక్ష్మి యలమంచిలి శ్రీనివాస్ ఎండి ఫిరోజ్ షేక్ రజియా బేగం పలవల ఆదిలక్ష్మి మాంతి గణపతి మల్లువలస రాము నక్క గోవింద్ మండవల్లి ఈశ్వర్ నల్లం గంగాధర్ దేవాలయాల ధర్మకర్తలు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**విజేత, సత్తుపల్లి :** హైదరాబాద్: అసెంబ్లీలో గురువారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో తెలంగాణ వైద్య విధాన్ పరిషత్ 2026 బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తమ ప్రాంతంలోని ఆస్పత్రుల సమస్యలను విపులంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ బిల్లుకు ఆమె స్వాగతం పలుకుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హెల్త్ మినిస్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ, ఈ కొత్త విధానంతో వైద్య విధాన్ పరిషత్ మరియు డైరెక్టరేట్ మధ్య సమన్వయం పెరిగి, రోగులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, సత్తుపల్లి నియోజకవర్గంలోని ఆస్పత్రుల పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మూడు వైద్య విధాన్ పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సి.హెచ్.సి) ఉన్నాయని, వాటిలో 100 పడకల, 50 పడకల, 30 పడకల కొత్త ఆస్పత్రి భవనాలు సిద్ధంగా ఉన్నప్పటికీ, అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు నిపుణులైన వైద్యులు లేకపోవడం వల్ల ప్రారంభించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా కల్లూరు సి.హెచ్.సి లో సరైన క్యాడర్ స్ట్రెంత్ లేకపోవడం తీవ్ర సమస్యగా ఉందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్లు కూడా కాంట్రాక్ట్ లేదా ఇతర ఆస్పత్రుల నుండి తాత్కాలికంగా తీసుకువచ్చినవారేనని వివరించారు. అంతేకాకుండా, 100 పడకల ఆస్పత్రికి సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి అత్యాధునిక పరికరాలు అందిస్తే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ, అంతర్రాష్ట్ర మరియు గిరిజన ప్రాంతంగా ఉన్న సత్తుపల్లి ప్రాంతంలో పనిచేసే వైద్యులకు తగిన ప్రోత్సాహకాలు లేకపోవడం వల్ల వారు డెప్యుటేషన్ మీద ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే వైద్యులకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ ఇవ్వాలని, తద్వారా వారు స్థానికంగా కొనసాగి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైన సిబ్బంది, సదుపాయాలు కల్పిస్తే సత్తుపల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. మొత్తానికి, వైద్య విధాన్ పరిషత్ 2026 బిల్లు రాష్ట్ర వైద్య రంగంలో మార్పులకు నాంది పలుకుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరతను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు.

## పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చే పాలకులకు అధికారులకు భూములిచ్చిన నిర్వాసితుల సమస్యలు పట్టవా - సిపిఎం




**విజేత .బుట్టాయగూడెం :** పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చే కేంద్ర, రాష్ట్ర అధినేతలకు, అధికారులకు ఆ ప్రాజెక్టు నిర్మాణానికి తమ భూములు ఇచ్చి త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలు పట్టవా, నిర్వాసితుల కాలనీల సమస్యలు పట్టవా అని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పోలవరం ప్రాజెక్టు అథారటీ సి.ఇ.వో., జలశక్తి చీఫ్ సెక్రటరీల బృందం అందరూ పోలవరం ప్రాజెక్ట్ వద్దకు వచ్చి పనులను పరిశీలిస్తారని, అయితే నిర్వాసిత కాలనీలకు రారని, వారి సమస్యలను పట్టించుకోరని ఆయన ఆరోపించారు. కాగ్ నివేదికలో పునరావాసం కేవలం 11 శాతం మాత్రమే చేసారని, ప్రాజెక్టు నిర్మాణం 70 శాతం చేసారని తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్వాసితులను పట్టించుకోవడం లేదని, వారి సమస్యలను పరిష్కరించడం లేదని, నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించడం లేదని కాగ్ అక్షింతలు వేసినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చలనం లేకుండా పోయిందన్నారు. ఏనాడైనా నిర్వాసిత కాలనీలకు ఎవ్వరైనా వెళ్ళి వారి పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుసుకున్నారా, వారితో మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు కోసం తమ భూములిచ్చిన నిర్వాసితుల త్యాగాల పునాదులపై ప్రాజెక్టును కడతారని, నిర్వాసితులను మాత్రం పట్టించుకోరని, వారి పునరావాసం గూర్చి పట్టించుకోరని విమర్శించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించకుండా ప్రాజెక్టు పూర్తి చేసి నీరు నింపితే వారి పరిస్థితి ఏమిటని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులను జల సమాధి చేయాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం అధినేతలు, అధికారులు కేవలం ప్రాజెక్టు నిర్మాణంపై దృష్టి పెట్టడమే కాకుండా నిర్వాసిత కాలనీలు సందర్శించాలని, వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రవి కోరారు.

## చేగుంటలో ఎంపీ డీకే అరుణమ్మ చొరవతో సీసీ రోడ్డు పనులు


సర్పంచ్ విద్యాదరి

బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప



క్రిష్ణ మండలం చేగుంట ఇటీవల వీబీజీ రాంజీ నిధుల ద్వారా బీజేపీ మండల నాయకుల అభ్యర్తన మేరకు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రతేక చొరవతో కృష్ణ మండల గ్రామాలకు ఒక్కో గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయగా చేగుంట గ్రామ పంచాయతీ అడవిఖానాపూర్ గ్రామం లో 120 మీటర్ల సీసీ రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి దుర్గమ్మ దేవాలయం వరకు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప వారు మాట్లాడుతు మండల అభివృద్ధి కు డీకే అరుణమ్మ ప్రతేక శ్రద్ధ కనబరుస్తున్నారని. భవిష్యత్ లో ప్రతేక నిధులు మంజూరు చేస్తారని అన్నారు ఈ కార్యక్రమం లోపంచాయతీ రాజ్ డిప్టీ కళ్యాణ్ రెడ్డి, ఎ ఈ మారుతీ మండల ప్రధాన కార్యదర్శి డి రాఘవేంద్ర,బీజేపీ యువ నాయకులు సంజీవ్ రెడ్డి ఉపసర్పంచ్ విజయగౌడ్, అంపు గౌడ్,వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, వడ్ల మారెప్ప, దేవమ్మ దొడ్డప్ప, రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అంతా నా ఇష్టం...



**విజేత బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గౌరారం గ్రామ పంచాయతీ కి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడిని మార్చుట కొరకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మహబూబాబాద్ కలెక్టర్ కి లేఖ రాసారు.దానిని కలెక్టర్ బయ్యారం ఎంపిడిఓకి పేరు మార్చవాల్సిందిగా ఆదేశించారు.ఎంపిడిఓ బయ్యారం గౌరారం గ్రామపంచాయితీ కార్యాలయానికి సమాచారం ఇవ్వడం ఇచ్చారు కానీ గౌరారం గ్రామపంచాయితీ సర్పంచ్ పాలక వర్గానికి సమాచారం ఇవ్వకుండా పాలక వర్గం తీర్మానం చేసి లేఖను తిరస్కరిస్తున్నట్టు ఎంపిడిఓకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో గౌరారం సర్పంచ్ వార్డు సభ్యులకు గాని ఉపసర్పంచ్ కి కానీ సమాచారం ఇవ్వకుండా తీర్మానం చేసినట్టు ఎంపిడిఓ ని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.అలాగే గత పది రోజుల క్రితం గౌరారం గ్రామపంచాయితీ సర్పంచ్ భర్త గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న టేకు చెట్లను అనధికారికంగా వేలం వేసినట్టు సమాచారం ఇలా ఇష్టారీతిన సర్పంచ్ భర్త వ్యవహరించడం జరుగుతుంది.మండలంలో ఈ విషయం రాజకీయంగా చర్చనీయాంశం అవుతుంది.దీనికి అధికార యంతంగం ఏవిధంగా స్పందిస్తారో వేచించుడాలి.

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, ఆయన ఆచరణలో చూపిన సత్యం, న్యాయం, కర్తవ్య నిష్ఠ ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఇంట ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరారు.

## గొదిరే ..పని అదిరే...!

విద్యుత్ తీగలపై సర్కస్ ఫీట్లను తలపించిన అన్ మ్యాన్డ్ వర్కర్ సూరయ్య

లైన్ క్లియరెన్స్ కోసం చెట్ల కొమ్మలు తొలగింపు





**విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్... ప్రజలకు నిత్యం విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రాణాలకు తెగించి సిబ్బంది చేసే సాహసాలు, శ్రమ చాలామందికి కనిపించవు. గురువారం ఇంచెన్ చెరువుపల్లి గ్రామ పరిధిలో విద్యుత్ లైన్ క్లియరెన్స్ లో భాగంగా చెట్ల కొమ్మలను తొలగించేందుకు అన్మ్యాన్డ్ వర్కర్ గొదిరె సూరయ్య విద్యుత్ తీగలపై నడిచి వెళ్తూ సర్కస్ ఫీట్లను తలపించేలా చేసిన పనులు విద్యుత్ సిబ్బంది కష్టాలకు ప్రతిబింబంగా కనిపిస్తున్నాయి. మండు వేసవిని సైతం లెక్కచేయకుండా రైతులకు విద్యుత్ ఆటంకాలు లేకుండా ఉండేందుకు తీగల వెంట ఉన్న సమస్యలను తొలగించేందుకు వెంకటాపూర్ ఏఈ రమేష్ ఆధ్వర్యంలో ఏఎల్ఎం కృష్ణాకర్ సిబ్బందితో కలిసి చేస్తున్న పనులలో వెంకటాపూర్ సెక్షన్ లక్ష్మీదేవి పేట పరిధిలో పనిచేస్తున్న అన్ మ్యాన్డ్ వర్కర్ పనితీరును చూసిన పలువురు గొదిరే సూరయ్య.. పని అదిరిందయ్యా... అంటూ అభినందిస్తున్నారు. కాగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీగా కార్తికేయ మిశ్రా ఉన్న సమయంలో అన్‌మ్యాన్డ్ వర్కర్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. 2013 నుంచి వీరు పనిచేస్తున్నారు. విద్యుత్ లైన్‌మెన్ కింద సహాయకులుగా వీరిని నియమించారు. అన్‌మ్యాన్డ్ అంటే అన్‌స్కిల్డ్ అని అర్థం. ఎన్‌పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు అందించేలా ప్రభుత్వం , విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దివ్యాంగురాలి పండ్ల దుకాణంపై వ్యక్తి దౌర్జన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్





**విజేత, సత్తుపల్లి :** బ్రతుకుదెరువు కోసం పండ్ల దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్న దివ్యాంగురాలిపై జరుగుతున్న దౌర్జన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. మర్లపాడు గ్రామానికి చెందిన తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి దంపతులు దివ్యాంగురాలు అయిన విజయలక్ష్మి ఆధారంగా గత ఏడేళ్లుగా ప్రభుత్వ రహదారి పక్కన చిన్న పండ్ల దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే, ఆ దుకాణం పక్కన నివసిస్తున్న ఇంటి యజమాని షాపును తొలగించాలని ఒత్తిడి తెచ్చి, కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై కేశవ గౌడ్ మాట్లాడుతూ, "దివ్యాంగురాలు జీవనోపాధి కోసం చిన్న షాపు పెట్టుకుని బ్రతుకుతుంటే, దాన్ని సహించలేక ఇబ్బందులు పెట్టడం మానవత్వానికి విరుద్ధం. ఇలాంటి పరిస్థితుల్లో పేద కుటుంబానికి అండగా నిలవాల్సిన సమాజం, అధికారులు స్పందించకపోవడం బాధాకరం" అని అన్నారు. బాధిత కుటుంబం పోలీసులకు వినతిపత్రం అందించినప్పటికీ సరైన స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని దివ్యాంగురాలికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబాన్ని వేధింపులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి సమస్య పరిష్కారం కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కొమ్ము విజయకుమార్, బాధితులు తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హౌస్ కీపర్ లను జేపీఎ లుగా కన్వర్షన్ చేయాలి

బీటీపీఎస్ చీఫ్

ఇంజనీర్ కు కార్మిక సంఘం -1535 వినతి



**విజేత, పినపాక :** బిటిపిఎస్ లో పనిచేస్తున్న హౌస్ కీపర్లు,ఆఫీస్ సబర్డినేటర్లను జేపీఏ ( జూనియర్ ప్లాంట్ అటెండెంట్ )లు గా కన్వర్షన్ చేయాలని ఆ కర్మాగార చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్నకు టి ఎస్ పి ఈ యు ( తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)-1535 నాయకులు వినతి చేశారు. బీటీపీఎస్ లో గురువారం టి ఎస్ పి ఈ యు -1535 రీజనల్ అధ్యక్షులు వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచంద్ర, స్టేట్ కమిటీ నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్ తదితరులు చీఫ్ ఇంజనీర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని కోరారు. భూనిర్వాసితుల కోటా నుంచి పలువురు భూ నిర్వాసితులు హౌస్ కీపర్లు,ఆఫీస్ సబార్డినేట్ల గా 2021వ సంవత్సరంలో విధుల్లో చేరారని చెప్పారు. వీరందరికీ ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అవుతుండడంతో జేపీఏ లు గా కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కర్మాగారంలో జేపీఎ ఉద్యోగాలు కూడా ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి ముత్యాలరావు, తుంపురి అనిల్ నాయకులు కే.వీరబాబు, ఎం డి.జమీల్, పి. రమేష్, ఐ.నరసింహారావు,జె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఎస్ ఈ (ఎ డి ఎం ) కు వినతి పత్రం : బిటిపిఎస్ లో పనిచేస్తూ ఇతర విద్యుత్ కేంద్రాలకు, విద్యుత్ సౌదాకు బదిలీ కావాలని పెట్టుకున్న రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ లెటర్ లను హైదరాబాదులోని హెడ్ ఆఫీస్ కి పంపించాలని టి ఎస్ పి ఈ యు - -1535 నాయకులు బీటీపీఎస్ ఎస్ ఈ (ఎ డి ఎం) మురళీకృష్ణ కు వినతిపత్రం ఇచ్చారు. అనారోగ్య పరిస్థితుల్లో కొందరు కార్మికులు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్న ప్రాంతాలకు బదిలీ చేయాలని రిక్వెస్ట్ లెటర్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో రీజియన్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి ప్రసాద్, ఆర్.రామచందర్ తదితరులున్నారు.

# విద్యుత్ ఏఈ రమేష్ సబ్ ఇంజనీర్ సాంబరాజుకు సలాం...

24 గంటల్లో ట్రాన్స్ఫార్మర్ అందించడం పట్ల లక్ష్మీదేవి పేట రైతుల సంతోషం



**విజేత ,వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్... విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే తీవ్రంగా ఇబ్బంది పడ్డ రైతుల అవస్థలు తరచూ చూస్తుంటాం. కానీ తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన 24 గంటల్లో రైతుల సమస్యను తీర్చిన ఏ ఈ రమేష్ ,సబ్ ఇంజనీర్ సాంబరాజుకు రైతులు సలాం కొడుతున్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీదేవి పేట పరిధిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో రైతులు స్థానిక విద్యుత్ అధికారుల ద్వారా సబ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీంతో రైతులు ముక్కెర వీరయ్య ,మామిండ్ల మల్లక్క ,గొడుగు సదానందం, కేతిరి రమేష్ , నత్రం సారయ్య, రంగశెట్టి రవి, ఎర్ర రమేష్ లు విద్యుత్ అధికారుల పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు .

# బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాలు ప్రారంభం





**విజేత, సత్తుపల్లి :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం బాటసారుల దాహార్తి తీర్చేందుకై చలివేంద్ర కేంద్రాలు ప్రారంభించారు. స్థానికంగా గల వారాహి వాటర్ ప్లాంట్ అధినేత కళ్యాణపు త్రినాధ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కేంద్రాలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రముఖ వైద్యుడు రమేష్, వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ కేంద్రాలను ప్రారంభించారు. త్రినాధ్ కుమార్తె వర్షశ్రీ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయా చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. కల్లూరు పట్టణంలో గల ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో, మధిర రహదారి కూడలి ప్రదేశంలో, వారాహి వాటర్ ప్లాంట్ ఎదురుగా ఈ చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, వారాహి సంస్థ యాజమాన్యం కళ్యాణపు త్రినాధ్ ,కళ్యాణ్ సైదులు, లక్ష్మీపురం ఉపసర్పంచ్, భూక్య కృష్ణ, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్,కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు, గాలం వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో ఎదుట సీఐటీయూ ధర్నా

డి.ఏం.గురజాల కు వినతి"

విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి

ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయాలి

కార్మికుల సమస్యల పరిష్కరించాలి.

వేతన సవరణ అమలు చేయాలి.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి.





**విజేత, సత్తుపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ,కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని,కార్పోరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరావు లు డిమాండ్ చేశారు.గురువారం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీ సత్తుపల్లి బస్ డిపో వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో డి.ఏం. కార్యాలయం ప్రధాన గేటు ఎదుట ధర్నా చేశారు.అనంతరం సమస్యలతో కూడినవినతిపత్రాన్ని డి.ఏం.గురజాల లక్ష్మీ నారాయణ కు ఇచ్చారు. ధర్నాలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా నేత శీలం సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం-2019 మరియు విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలోపడిందన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయనిఆశించామన్నారు.అందుకు భిన్నంగా కార్పోరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పజెప్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన ఆందోళనవ్యక్తంచేశారు.సమర్థవంతంగా ప్రయాణికులకు ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించడమేంటని ఆయన ప్రశ్నించారు.వెంటనే విద్యుత్ బస్సుల విధానంలో అవసరమైన మార్పులు చేసి విద్యుత్ బస్సుల కొనుగోలు,నిర్వహణ,ఆపరేషన్ అన్నీ ఆర్టీసీ సంస్థ నిర్వహించేటట్లు చర్యలుతీసకోవాలన్నారు.విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు.బస్సుల నిర్వహణ ఖర్చు,ఆదాయం కు మధ్య ఉండే వయబులిటీ గ్యాప్ ఫండ్ ను ప్రభుత్వం ఆర్టీసీకి సమకూర్చాలన్నారు.ఆర్టీసీ కార్మికులకు 2021 మరియు 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగభద్రత,భరోసా కల్పించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలుపరిష్కరించాలని,ఆర్టీసీ లో యూనియన్ల పై ఉన్నఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ లవిధానంలో మార్పుచేయాలని,జిసిసి పద్ధతిని రద్దు చేయాలని,ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలని,ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్ లుసమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలని,అందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ఆర్టీసి బస్ ల ఆపరేషన్ ఖర్చుకు,ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలని,విద్యుత్ బస్ బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్ షాప్ లలో చేయించాలని,అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని,ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎమ్ఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలని,ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం,సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం,యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు చప్పిడి భాస్కర్,దాసు,ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు శీలం కరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు గాలికుంటు నివారణ టీకాను సద్వినియోగం చేసుకోవాలి

రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మండల పశు వైద్య అధికారి డా.ఎ శిరీష

మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య



**విజేత గజ్వేల్ :** పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మండల పశు వైద్య అధికారి డా.ఎ శిరీష ఆధ్వర్యంలో గురువారం రోజు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గ్రామ స్థానిక సర్పచ్ తుమ్మల కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం బలోపేతం కావడమే కాకుండా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.పాడి పశువుల ఆరోగ్యం బాగున్నప్పుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని అన్నారు.రైతులందరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు.మర్కుక్ మండల పశు వైద్య అధికారి డా.ఎ శిరీష మాట్లాడుతూ పశువులకు ఉచితముగా టీకాలు పశువైద్య సిబ్బంది ఉచితముగా టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని పాడి రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గ్రామస్తులు కిష్టయ్య,మహిపాల్,వెంకటేష్,బాలయ్య గౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అభివృద్ధి పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

వచ్చే నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు

వేసవిలోనూ మూడు పూటలా మంచినీటి సరఫరాకు ప్రణాళిక







**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పట్టణంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**పి-4 విధానంలో క్రీడా ప్రాజెక్టులు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నిర్మిస్తున్న ఈతకొలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధి, ఇండోర్ స్టేడియం పనులను పి-4 విధానంలో చేపట్టినట్లు వివరించారు. 2014లో కాలువలో ఈతకు వెళ్లి బాలురు మృతి చెందిన ఘటన తనను కలిచివేసిందని, ఆనాడే ఈతకొలను నిర్మించాలని సంకల్పించానని గుర్తు చేసుకున్నారు. గత ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేసినా, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని చెప్పారు. ఈ పనుల్లో విశేష కృషి చేసిన కాంట్రాక్టర్లు శివ, అనిల్‌లను ఆయన అభినందించారు.

**మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

పట్టణ ప్రజలకు వేసవిలో కూడా మూడు పూటలా రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. 53 ఎకరాల్లో నిర్మిస్తున్న రెండవ పంపుల చెరువు పనులు తుది దశకు చేరుకున్నాయని, దీని ద్వారా పట్టణంతో పాటు పెంటపాడు, పెదతాడేపల్లి గ్రామాలకు కూడా మంచినీరు సరఫరా చేస్తామని తెలిపారు. త్వరలోనే పట్టణంలో అత్యాధునిక 'టౌన్ హాల్' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు.

**వచ్చే నెలలో సీఎం పర్యటన:**

ప్రస్తుతం పూర్తి కావచ్చిన ఈతకొలను, క్రీడా మైదానం, ఇండోర్ స్టేడియంలను వచ్చే నెలలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బొలిశెట్టి తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పనుల పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారని, అనంతరం తదుపరి కార్యాచరణ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, బీజేపీ ఇన్‌చార్జ్ ఈతకోట తాతాజీ, కూచిపూడి అనిల్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

జీసీడివో గౌసియా బేగం



**విజేత, తరిగొప్పుల:** మండలం కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను జీసీడివో గౌసియా బేగం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను మరుగుదొడ్లు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నీటి సౌకర్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంటపాత్రలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పాలెపు విజయ, ఉపాధ్యాయులు గాదె జోసఫ్ బేబీ, యూసఫ్ పాషా, అమర్నాథ్, పద్మ కవిత, శ్రీనివాస్ రవి శ్రీనివాస్ పిఆర్పి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు కార్యాచరణ సిద్ధం

జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** జిల్లాలో రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మోదుగుగుంటలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పొలాల్లోకి వెళ్లి కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను పరిశీలించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై రైతులతో ముఖాముఖి చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది రబీలో 7.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా కేవలం తాడేపల్లిగూడెం మండలం నుంచే 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌ఎస్‌కేలు) ద్వారా కొనుగోలు ప్రక్రియ లాంఛనంగా ప్రారంభమవుతుందని ఆయన ప్రకటించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (MSP) పొందేలా చూడటమే తమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లాలో సుమారు రెండు కోట్ల గన్ని సంచులను అందుబాటులో ఉంచామని, సంచులను తీసుకునే సమయంలో రైతులు వాటి నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని, చిరిగిన సంచులను ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించవద్దని సూచించారు. ?చెల్లింపుల ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండాలంటే, రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు పంపే ముందే ట్రక్ షీట్ జనరేట్ చేసుకోవాలని, తేమ శాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని జేసీ సూచించారు. రవాణా వాహనాల రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు. కోతల సమయంలో తలెత్తే డీజిల్ కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగినంత సరఫరా ఉండేలా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఏడీఏ ఆర్. గంగాధర్ రావు, ఎంఏఓ టి. నారాయణరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, స్థానిక సర్పంచ్ జానకి సీతారామయ్య, సిద్ధ వీరయ్య ఇతర అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సంఘమిత్ర విద్యాలయలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





**విజేత నల్లజర్ల ;** నల్లజర్ల మండలం దుబచర్ల గ్రామంలోని స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయలో శ్రీరామ నవమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడు వంటి పౌరాణిక పాత్రల వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రతిభ, వారి ఆత్మీయ ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీరాముని ఆదర్శ గుణాల గురించి వివరించి, సత్యం, ధర్మం, నిబద్ధత వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## దేవరపల్లి మండలంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం








**విజేత దేవరపల్లి ;** దేవరపల్లి మండలంలో పొలంబడి 14 వారాలు విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా పొలంబడి క్షేత్ర దినోత్సవం మరియు నూతన వరి వంగడం ఎంటీయూ 14 26 రకానికి సంబంధించి శాస్త్రి దినోత్సవం నిర్వహించడం జరిగింది మారుటేరు పరిశోధన స్థానం నుండి అభివృద్ధి పరచబడిన నూతన వరి చిరుసంచుల రకం ఎంటియు 1426 ను దాల్వాలో రైతుల కమతాలలో ప్రయోగం నిమిత్తం పంపిణీ చేసామనీ, ఈ వరి రకం దాల్వా లో 120 నుండి 125 రోజుల్లో పక్వానికి వస్తున్నదనీ, హెక్టరుకు 6.5 నుండి 7.0 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదనీ, అగ్గి తెగులు, ఎండాకు తెగులు, దోమపోటు, ఉల్లికోడు ను తట్టుకుందని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. చల్లా వెంకట నరసింహరావు, డా.మానుకొండ శ్రీనివాస్ తెలియజేసారు. ఎర్నగూడెంలో దేవరపల్లి మండల వ్యవసాయ అధికారి కరుటూరి కమలరాజ్ ఆధ్వర్యంలో, కొవ్వూరు ఎ డి ఎ చింతల శ్రీనివాస్ సమక్షంలో నూతన వరి చిరుసంచి ఎం టి యు 1426 ను పండించిన అభ్యుదయ రైతు బొల్లిన విజయ భాస్కర్ రైతు పొలం వద్ద క్షేత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎ డి ఎ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన వరి రకం ఎం టి యు 1426 పంట పక్వ దశకు చేరుకొందనీ, గత రబీ లో మిగిలిన రబీ రకాలతో పోల్చితే 8-10 శాతం దిగుబడి లో వృద్ధి గమనించామని, తినడానికి బాగుందన్నారు. పండించిన రైతు బొల్లిన విజయ భాస్కర్ మాట్లాడుతూ, జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల, వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు మెలకువలు పాటించి, ఈ దాళ్వాలో ఎం టి యు 1426 పండించానని, సంతృప్తి కరమైన దిగుబడి సాధిస్తానని, విత్తనాలు తోటి రైతులకు పంపిణీ చేస్తామన్నారు.అభ్యుదయ రైతులకు నూతన వరి రకం ఎంటియు 1426 చిరుసంచుల (మినీకిట్స్) గుణగణాలను డా. మానుకొండ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం జయరామ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి

# పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల దరఖాస్తు గడవు పొడిగింపు

**విజేత ఖమ్మం ప్రతినిధి :** 2025-2026 విద్యాసంవత్సరానికి పోస్టుమెట్రిక్ఉపకారవేతనములకు సంబంధించి జిల్లాలోని యస్. సి, యస్టి, బి.సి., ఇబిసి, మైనారిటీ మరియు దివ్యాశీగుల విద్యార్దులకు అర్హతలను బట్టి పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతున్న (ఫ్రెష్ మరయు రెన్యువల్) అర్హత కలిగిన విద్యర్థినీ, విద్యార్దులు తమ వివరములు ఈ-పాస్ వెబ్ సైట్ నందు ఉపకార వెతనములు మంజూరి నిమిత్తం నమోదు చేసుకొనుట ఆఖరు తేది 20-04-2026 వరకు పొడగించబడినదని అధికారిణి తెలిపారు. కావున సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యములు వారికి, మీ విద్యాసంస్థలలో చదువుచున్న అర్హత కలిగిన విద్యార్థులు/విద్యార్థినులు అందరూ గడువు లోపు తప్పనిసరిగా తమ వివరాలను ఈ--పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.2025-26 సంవత్సరానికి సంబంధించిన (1790) మరియు 2024-25 సంవత్సరానికి సంబంధించిన (915) విద్యార్థుల బ్యాంక్ ఖాతాలు ఆధార్ సీడింగ్ పెండింగ్‌లో ఉన్నవి. కావున వెంటనే విద్యార్థులతో ఆధర్ సీడింగ్ లేదా పోస్టల్ బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేయించగలరని మనవి. అలాగే కళాశాల ప్రిన్సిపాల్స్ లాగిన్ లో ఫస్ట్ లెవెల్ మరియు డీసీ లెవెల్లో ఉన్న అప్లికిషన్స్ వెంటనే డిజిటల్ కీ ద్వారా జిల్లా అధికారి లాగిన్ కి ఫార్వర్డ్ చేయగలరు.దీనిని అత్యవసరంగా భావించి విద్యార్థులు ఉపకార వేతనముల మంజూరు విషయంలో జాప్యం జరగకుండా సహకరించగలరు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ లాగిన్‌లో ఫస్ట్ లెవల్ మరియు డిసీ లెవల్‌లో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను వెంటనే డిజిటల్ కీ ద్వారా జిల్లా అధికారి లాగిన్‌కు ఫార్వర్డ్ చేయగలరు. దీనిని అత్యవసరంగా భావించి విద్యార్థులకు ఉపకార వేతనములు మంజూరులో జాప్యం జరగకుండా సహకరించగలరు. పై విషయంలో అమలులో ఏ విధమైన జాప్యం జరిగినా, అలాగే స్కాలర్షిప్ మంజూరులో ఏవైనా లోపాలు తలెత్తినచో, దానికి సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందనిజిల్లా అధికారిణి తెలియజేయడమైనది.



## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి చికోటి జై ప్రదీప్




**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అచ్చంపేటకు చెందిన రామకృష్ణ నర్వకు చెందిన గాయతి దేవవ్వ లకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కృషి వల్ల చెక్కులు మంజూరు చేయడం జరిగిందని చీకోటి జయ ప్రదీప్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్లకు సహాయ సహకారాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తాదని ఆయన అన్నారు మండల నాయకులు జయ ప్రదీప్ చేతులమీదుగా చెక్కులను వారు అందుకున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు డాక్టర్ నారాయణ నిహాల్ నర్సింలు దుర్గయ్య అంజయ్య పాల్గొనడం జరిగింది

## 29న టిడిపి 44వ వ్యవస్థాపక దినోత్సవ సన్నాహక సమావేశం

డా.వాసిరెడ్డి రామనాథం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్.




**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఈ నెల 29న తెలుగుదేశంపార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు, ఈ సమావేశంలో రామనాథం మాట్లాడుతూ 1982 మార్చి 29న దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగువారి ఆత్మగౌరవం, పేదలు, రైతుల సంక్షేమం కోసం ఈ పార్టీని స్థాపించారని అనతి కాలంలోనే పార్టీ అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్టీఆర్ నాటి నుంచి నేటి చంద్రబాబు దాకా బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచిన పార్టీ అని గుర్తు చేశారు, అనంతరం ఖమ్మం పార్లమెంట్ పరిదిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న కార్యక్రమాలపై అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఆయా నాయకులతో చర్చించి జెండా పండుగను కన్నుల పండుగగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వద్దేం విజయ్, గుత్తా సీతయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, , రవీందర్, కర్నాటి సీతారాములు, మురళి, బోడేపూడి రవి, కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి చికోటి జై ప్రదీప్



**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అచ్చంపేటకు చెందిన రామకృష్ణ నర్వకు చెందిన గాయతి దేవవ్వ లకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కృషి వల్ల చెక్కులు మంజూరు చేయడం జరిగిందని చీకోటి జయ ప్రదీప్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్లకు సహాయ సహకారాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తాదని ఆయన అన్నారు మండల నాయకులు జయ ప్రదీప్ చేతులమీదుగా చెక్కులను వారు అందుకున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు డాక్టర్ నారాయణ నిహాల్ నర్సింలు దుర్గయ్య అంజయ్య పాల్గొనడం జరిగింది

## వ్యాక్సినేషన్ క్యాంపుకు హాజరైన హజ్ యాత్రికులు

వ్యాక్సిన్ ను వినియోగించుకున్న 57 మంది హజ్ యాత్రికులు.

వ్యాక్సినేషన్ క్యాంపు లో సౌకర్యాలు, కోఆర్డినేటర్ మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ సేవల పట్ల హర్షం.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** హజ్ యాత్రకు వెళ్లే హాజీలు వ్యాక్సిన్ (టీకా)ను తప్పనిసరి అని వ్యాక్సినేషన్ క్యాశీపు విజయంవతంగా ముగిసిందని ఖమ్మం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ పేర్కొన్నారు. ప్రపంచ నలుమూలల నుండి కోట్లాది మంది ప్రజలు ఒకే చోట చేరడం వల్ల అంటువ్యాధుల నివారణ కోసం ఈ టీకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మెనింజైటిస్ ఇన్ఫ్లుయెంజా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే ప్రమాదం వున్న నేపధ్యంలో యాత్రికుల ఆరోగ్యాన్ని కాపాడటశీ కోసం ఈ వ్యాక్సినేశన్ ఉపయుక్తం కానుందన్నారు. టీకాల రుజువు (వాక్సినేషన్ సర్టిఫికెట్ ) ఉంటేనే వీసా ప్రాసెసింగ్, సౌదీ అరేబియాలోకి ప్రవేశం ఉంటుందనీ కూడా పేర్కొన్నారు. యాత్రికులు కఠినమైన వాతావరణం, రద్దీలో అనారోగ్యానికి గురికాకుండా, వ్యాధి తీవ్రతను తగ్గించుకోవడానికి ఇది అవసరమవుతుందని చెప్పారు.ఏదైనా అంటువ్యాధులు వేరే వారి ద్వారా ప్రబలకుండా, ఉండేందుకు వ్యాక్సిన్ అవసరమేనని అన్నారు. అనంతరం హజ్ యాత్రకు వెళ్ళే హాజీలు, మున్సిఫ్ టీవీ తో తమ అభిప్రాయాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా పలువురు ప్రభుత్వ వైద్యులు, జిల్లా పభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ నరేందర్ క్యాశీపు వివరాలు, సౌకర్యాలు అంశాన్ని వివరించారు.

## కీర్తి శేషులు తాండా మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

సేవా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ దామోదర్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం సామాజిక కార్యకర్త సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాండ బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్ ఐ దామోదర్ ఫ్లాష్ ఫ్రేమ్ బృందం తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తాండ బాలకృష్ణ గౌడ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అలాగే వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 25 వ కార్యక్రమం కాబట్టి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అని అన్నారు.అనంతరం సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి మా తండ్రి కీర్తిశేషులు తాండ మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని చలివేంద్రం ప్రారంభించడానికి వచ్చిన ఎస్ఐ దామోదర్ కు పోలీస్ బృందానికి ఫ్లాష్ ఫ్రేమ్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ పరిధిలోని గోపన్ పల్లిలో గల అంగన్వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థుల అటెండెన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. పాఠశాలలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మారుతి పటేల్, పాఠశాల ప్రిన్సిపాల్ వినీత, ఉపాధ్యాయులు చాంద్ పాషా, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణగూడలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం కర్ణగూడ గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులు 5 లక్షల రూపాయలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రావడం వచ్చాయి. గురువారం గ్రామంలో కోట మైసమ్మ టెంపుల్ నుంచి వంగపల్లి కిషన్ ఇంటి వరకు రోడ్డు వేశారు. ఈ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంగేటి తిరుమల్ రెడ్డి, ఉప సర్పంచ్ యంపల్ల రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు యంపల్ల మహిపాల్ రెడ్డి, పండల్ల రాజు గౌడ్, పండాల ధనలక్ష్మి, నల్లబోలు కీర్తి, గ్రామ సభ్యులు యంపల్ల భీమ్ రెడ్డి, మాణిక్య రెడ్డి, యాదయ్య గౌడ్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మారై యంత్రం ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ సరఫరా పనుల్లో జాప్యం పై ఆగ్రహం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఎమ్మారై యంత్రం ఏర్పాటుకు అవసరమైన విద్యుత్తు సరఫరా పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి ఎమ్మారై పరికరం, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన విద్యుత్ సౌకర్యాల కల్పనలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉన్నట్లు గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆర్డిఓను పర్యవేక్షణ సంబంధిత అధికారిగా నియమించామని తెలిపారు.విద్యుత్ సరఫరా ఏర్పాటుకు అవసరమైన పరికరాలను ఇప్పటికీ సమకూర్చకపోవడంపై కలెక్టర్ ప్రశ్నిస్తూ, ఈ విధంగా కొనసాగితే పనులు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతాయని అసహనం వ్యక్తం చేశారు. యంత్రం ఏర్పాటు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఈ నెలాఖరు వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప పర్యవేక్షకులు డా వెంకటరత్నం, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా రాజేష్, టిజిఎంఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిర్నూర్‌లో ప్రమాదకర విద్యుత్ స్తంభం తొలగింపు విజేత వార్త ప్రభావంతో అధికారుల తక్షణ చర్య

రెండు సంవత్సరాల సమస్యకు చెక్ -- వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ.

హనుమాన్ మందిరం సమీపంలో ప్రమాదం తప్పింది.

గ్రామస్తుల కృతజ్ఞతలు అధికారులకు.

వార్త ప్రభావంతో పరిష్కార దిశగా చర్యలు.







**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గిర్నూర్ గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభంపై విజేత వార్త లో ప్రచురితమైన వార్తకు వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదకరంగా మారిన స్తంభాన్ని అత్యవసరంగా తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసే చర్యలను ప్రారంభించారు. రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు గిర్నూర్ గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా హనుమాన్ మందిరం సమీపంలో ఉన్న ఈ రద్దీ ప్రదేశంలో ప్రమాదం తప్పినందుకు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. మీడియా ద్వారా సమస్య వెలుగులోకి రావడంతో అధికారులు స్పందించి పరిష్కారం చూపడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# అంతర్జాతీయ మహాకాల సదస్సుకు ఎంపికైన దామరకుంట ఉపాధ్యాయులు శ్రీ వై చిన్న బ్రహ్మయ్య



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు గా సేవలందిస్తున్న వై చిన్న బ్రహ్మయ్య ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పాల్గొనే అరుదైన అవకాశాన్ని అందుకున్నారు. భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో మహాకాల ది మాస్టర్ ఆఫ్ టైం అనే అతి ప్రాధాన్య భరిత అంశంపై 2026 ఏప్రిల్ 3 నుండి 5 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు ఆయన ఎంపిక కావడం విశేష గౌరవంగా నిలిచింది. ఈ సదస్సులో దేశ విదేశాల నుండి విశిష్ట విద్యావేత్తలు శాస్త్రవేత్తలు పాల్గొనడం నేపథ్యంలో బ్రహ్మయ్య ఎంపిక విద్యారంగంలో ఆయన కృషి నిబద్ధత వారి ఎంపికకు ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ ఘనత జడ్పీహెచ్ఎస్ దామరకుంట పాఠశాలకు మాత్రమే కాకుండా మర్కూక్ మండలం సిద్దిపేట జిల్లా కు సైతం గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించడంలో ఆయన చూపుతున్న అంకితభావం నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి బోధనలో ప్రతిభ ఆయనను ఈ స్థాయికి చేర్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి వెంకట రాములు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు అమ్మ ఆదర్శ కమిటీ బ్రహ్మయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సుచిత్రలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 287 డివిజన్ సుచిత్ర ప్రాంతంలో ఉన్న వెంకటేశ్వర ఎంక్లేవ్ కాలనీ గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న యువత, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రజలకు వ్యాయామానికి తగిన సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే స్థానికులకు మంచి ఆరోగ్య సదుపాయం అందుతుందని అన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చరు

# యశోద ఆసుపత్రిలో వృద్ధురాలికి అరుదైన గుండె శస్త్ర చికిత్స

## ప్రముఖ కార్డియాలజిస్ట్ విశాల్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న వృద్ధురాలికి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను యశోద ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్ గురువారం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎస్సై భార్య 80 ఏళ్ల వయసున్న అనీస్ ఫాతిమాకు గత 2-3 సంవత్సరాలుగా శ్రమ చేసినప్పుడు ఆయాసం, అలసట వంటి ఫిర్యాదులతో యశోద ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. ఆమెకు తీవ్రమైన ఏయోర్టిక్ స్టెనోసిస్ (ఏయోర్టిక్ వాల్వ్ మూసుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఆమె శస్త్రచికిత్స చేయించుకోవడానికి భయపడి, నొప్పితో కొద్దికాలంగా బాధపడుతుందన్నారు. ఆమె సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి చేరుకున్నప్పుడు, డాక్టర్ విశాల్ ఖంటే, డాక్టర్ మహమ్మద్ వహాజ్ అలీ ఆమెకు మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ (ఎం ఐ సి ఎస్/ కీ హోల్ హార్ట్ సర్జరీ) చేయించుకోవాలని సలహా ఇవ్వడం జరిగిందన్నారు. ఎముకను కోయకుండా రోగికి కీ హోల్ హార్ట్ సర్జరీ (వీ×జూ=ూఎ=) చేశారు. ఇది ఒక కొత్త సాంకేతికత, అత్యాధునిక పరికరాలతో చికిత్స నిర్వహించగా సర్జరీ సక్సెస్ అయి వేగంగా కోలుకోవడం జరిగిందని డాక్టర్ విశాల్ తెలిపారు. శస్త్రచికిత్స జరిగిన 4 రోజుల తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేశామని, చికిత్స విజయవంతం కావడంతో ప్రస్తుతం, శస్త్రచికిత్స జరిగిన ఒక నెల తర్వాత, ఆపరేషన్ చేసిన చోట స్వల్ప నొప్పి మినహా ఆమెకు ఎటువంటి లక్షణాలు లేవని ,తన రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోగలుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు.

# రాములోరి పెండ్లి కి ముస్తాబవుతున్న భద్రాద్రి

## మిథిలా కళ్యాణ మండపంలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తుమ్మల

## నేడు శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం

## రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఆనవాయితీ గా సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** మంత్రి తుమ్మల మీడియా సమావేశం లో మాట్లాడు తూ సీఎం రేవంత్ రెడ్డి కి రామ భక్తుల తరపున స్వాగతం భద్రాచలం రామాలయం లో నేడు సీతారాముల కళ్యాణం లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఆనవాయితీ గా సీఎం రేవంత్ రెడ్డి సమర్పిస్తారు. శ్రీ రాముడు నడయాడిన భద్రాచలం లో రామాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారు. మొదటి దశలో 351 కోట్లతో చేసే పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. భద్రాచలం రామాలయం తో పాటు పట్టణం అభివృద్ధి మూడు దశల్లో మొత్తం 586 కోట్లతో మాస్టర్ ప్లాన్ భద్రాచలం వచ్చే భక్తులు సౌకర్యార్థం జాతీయ రహదారులు రైల్వే కనెక్టివిటీ ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యాక గోదావరి లో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం,వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటి నుంచే పనులు మొదలు పెట్టాం సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా రాముల వారి పెండ్లి నిర్వహించాలి అని తుమ్మల వ్యాఖ్యానించారు.

# ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



**విజేత,భీమవరం :** ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుండి తమను తాము రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులకు కూడా పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల మధ్య తీవ్రమైన ఎండ ఉంటుందని, ఈ సమయంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, నీడలో ప్రయాణించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాఫీ, టీలు, రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం మరియు జంక్ ఫుడ్ వంటి పదార్థాలు తీసుకోకుండా ఉండాలని సూచించారు. ప్రజలు తరచుగా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు వంటి ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి మోతాదు నిలుపుకోవాలని తెలిపారు. రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు. ఎండాకాలంలో గాఢమైన రంగు మరియు మందపాటి దుస్తుల బదులు, లేత రంగుల్లో ఉండే తేలికైన కాటన్ దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. శరీరంలో నీరు తగ్గిపోవడం వలన వడదెబ్బ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామాలు మరియు పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో చల్లని త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు వడదెబ్బ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, చల్లటి నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని సూచించారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరేవరకు చల్లబరచే చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని అన్నారు. అదేవిధంగా, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు ఇవ్వాలని సూచించారు. అయితే వడదెబ్బ వల్ల అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు త్రాగించకూడదని, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# పెద్దమ్మ తండాలో లేఅవుట్ ఓపెన్ స్పేస్ భూములపై అక్రమ విక్రయాలు?



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం, పెద్దమ్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో ఉన్న వెంచర్లకు సంబంధించిన 10 శాతం (Layout Open Space) భూమిని గ్రామ పంచాయతీకి అప్పగించకుండా అక్రమంగా విక్రయిస్తున్నారని, దీనిపై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నేనావత్ రూప్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సోమవారం (23వ తేదీన) రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గారికి ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్లు 196, 197, 172, 173, 198, 200, 176 లలో వెంచర్లు ఏర్పాటు చేసిన యజమానులు, నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన 10 శాతం భూమిని ఇవ్వకుండా అమ్ముకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు, నిన్న బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు డీఎల్‌పీఓ (DLPO) గారు సంబంధిత వెంచర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలోనే అధికారులు స్పందిస్తూ.. వచ్చే మంగళవారం నాటికి ఈ 10 శాతం భూమికి సంబంధించి పూర్తిస్థాయి చర్యలు తీసుకుని, పంచాయతీకి అప్పగించేలా చూస్తామని హామీ ఇచ్చారని రూప్ సింగ్ వెల్లడించారు. వెంచర్లలోని ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని తక్షణమే గ్రామ పంచాయతీకి స్వాధీనం చేసి, గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన ఈ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నేనావత్ రూప్ సింగ్ తో పాటు ఎ. బాబు పాల్గొన్నారు.

# హోటలలోగ్యాస్ కొరత కట్టెల బండి ప్రత్యక్షం అధిక రేటు రేటుతో అమ్ముతున్నారన్న ప్రజలు



**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో గురువారం రోజున హోటల్లో గ్యాస్ కొరతతో కట్టల బండి ప్రత్యక్షం కావడంతో అటుగా వెళ్లే ప్రజలు కట్టెల బండినీ చూసి చాలా రోజులు అవుతుందని ప్రజలకు గ్యాస్ అందుబాటులోకి రావడంతో కట్టెల పొయ్యిని వాడడం పూర్తిగా మర్చిపోవడంతో చాలా రోజులుగా కనుమరుగైన కట్టెల బండి గ్యాస్ కొరతతో కట్టెల బండి ప్రత్యక్షం అవ్వడంతో అటుగా వెళుతున్న ప్రజలు కట్టల బండిని ఆశ్చర్యంగా చూస్తూ కట్టెల బండి రేటును అడిగి గ్యాస్ కొరత వలన కట్టెల బండికి కూడా అధిక రేటుతో కొనవలసి వస్తుంద ని అన్నారు.

# కొలనుగూడ గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు కేఎల్ఆర్ చొరవతో



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కొలనుగూడ గ్రామంలో.. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండరాజు మాట్లాడుతూ.. గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో.. 5 లైటింగ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని. బండ రాజు అన్నారు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ, వీరందరూ ప్రత్యేక చొరవ చూయించి గ్రామానికి లైటింగ్ వచ్చే విధంగా సహకరించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు వర్కింగ్ ప్రెసిడెంట్ బండరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బండ విజయ శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ సలీం, బండ కిష్టయ్య, ఆధార్ల మహేందర్, ఆధార్ సామయ్య, సయ్యద్ జహంగీర్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ వారు అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా గురువారం ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎస్సి,ఎస్టీ,బీసీ మరియు మహిళా మత్స్యకారులకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం క్రింద 40శాతం నుండి 90శాతం వరకు సబ్సిడీతో ఐస్ బాక్స్ తో కూడిన ద్విచక్ర మరియు త్రిచక్ర వాహనములను లబ్దిదారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని,ఈ పథకాలను మీరంతా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి బాట పయనించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, మత్స్యశాఖ అధికారి,మత్స్యకారుడు తదితరులు పాల్గొన్నారు.

# జాతర్ల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి జాకేష్‌కు అథ్లెటిక్స్‌లో బంగారు పతకం

## అండర్-14 విభాగంలో మెరిసిన ప్రతిభ జాతీయ, అంతర్జాతీయ స్థాయిపై లక్ష్యం.




**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం జాతర్ల గ్రామంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థి కోట్నాక్ జాకేష్ అథ్లెటిక్స్‌లో అండర్-14 విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా జాకేష్ మాట్లాడుతూ తన విజయంలో పాఠశాల హెచ్.ఎం కిషన్ రెడ్డి గారు, కోచ్ సాహుల్ అందించిన శిక్షణ కీలక పాత్ర పోషించిందని తెలిపాడు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఆడి రాష్ట్ర, దేశ కీర్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లడం తన లక్ష్యమని పేర్కొన్నాడు. పాఠశాల హెచ్.ఎం కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తమ క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని, వారికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. కోచ్ సాహుల్ మాట్లాడుతూ తాను పంజాబ్ రాష్ట్రం నుంచి వచ్చానని, ఇక్కడి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఇందుకు హెచ్.ఎం కిషన్ రెడ్డి, వార్డెన్ కృష్ణారావు, జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రాజేష్‌ల సహకారం ఎంతో ఉందన్నారు. విద్యార్థి తండ్రి కోట్నాక్ జంగు భావోద్వేగంతో మాట్లాడుతూ, తాను విద్యార్థి దశలో జాతీయ స్థాయిలో ఆడాలని కలగన్నానని, ఆ కల నెరవేరకపోయినా ఇప్పుడు తన కుమారుడు జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం ద్వారా తన కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.


# పర్మినెంట్ కోసం విద్యుత్ ఉద్యోగుల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు



**విజేత,నల్లబెల్లి :** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టీవీఏఈ జేఏసి) ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యుత్ డివిజన్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పర్మినెంట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 19,680 మంది ఆర్టిజన్లు, ప్రిన్సన్ వర్కర్లు, ఎస్‌పీఎం, పీస్ట్, స్పాట్ బిల్లర్లు తదితరులు కలిపి దాదాపు 25 వేల మంది ఉద్యోగులు గత 9 ఏళ్లుగా రెగ్యులరైజేషన్ కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. అనేకసార్లు నిరసనలు తెలిపినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ధర్నా ద్వారా తమ సమస్యలను మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని, తమకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ టీవీఏఈజేఏసీ జాయింట్ సెక్రటరీ కళ్ళెం పాపిరెడ్డి, ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం.డి. సలం పాషా, నర్సంపేట డివిజన్ నాయకులు భాను ప్రకాష్, బాడ దేవేందర్, సిద్ధ సాంబయ్యతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# నేడు శివంపేట కోదండరామస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక!!






**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక జరుగుతుందని గ్రామ పురోహితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ,శాస్త్రుల వామన శర్మ మరియు స్థానిక శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి అని అందులో భాగంగా ముందుగా బలి ప్రధానం, గురుపూజ, గోపూజ స్వామివారికి అభిషేకం, శ్రీ రామ మూలమంత్ర వాహనం పూర్ణాహుతి ఉంటుందని, సాయంత్రం ఐదు గంటలకు కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, కావున కోదండ రామస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ఇసుగారి మల్లేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవ ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు కోదండరామస్వామి భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీలను కాంగ్రెస్ ఓటు బ్యాంకు గానే గుర్తిస్తుంది

## మైనార్టీలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే ఉపయోగించుకుంటూ వస్తోందని, అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని బాల్కొండ నియోజకవర్గం స్థాయి మైనారిటీ నాయకులు విమర్శించారు. గురువారం వేల్పూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలపై అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీల సంక్షేమానికి ప్రతి సంవత్సరం ?4,000 కోట్లు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, మూడు బడ్జెట్లలో కలిపి సుమారు ?10,400 కోట్లు కేటాయించామని చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవంగా కనీసం ?2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయిందని విమర్శించారు. 2024-25 సంవత్సరంలో ?2,150.78 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం ?793.79 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం (37%) మైనారిటీలపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మైనారిటీ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న షాదీ ముబారక్ పథకం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని తెలిపారు. బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మైనారిటీ ఆడబిడ్డకు ?1,60,000 ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన హామీ అమలు కాలేదని అన్నారు. మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ మరియు విదేశీ విద్యా స్కాలర్షిప్లు సకాలంలో అందకపోవడంతో అనేక మంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్‌ను ?300 కోట్ల నుంచి ?100 కోట్లకు తగ్గించడం విద్యార్థుల భవిష్యత్తుపై పెద్ద దెబ్బగా అభివర్ణించారు. 'అబ్దుల్ కలాం తౌఫా-యే-తాలీమ్' పథకం కింద ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని, పీహెచ్డీ/ఎంఫిల్, పీజీ, ఇంటర్, 10వ తరగతి విద్యార్థులకు ప్రకటించిన ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు. మైనారిటీలకు ముఖ్యమైన రంజాన్ తోఫా పథకాన్ని పూర్తిగా రద్దు చేయడం దురదృష్టకరమని అన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువత,మహిళలకు ప్రతి సంవత్సరం ?1,000 కోట్ల సబ్సిడీ రుణాలు ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ కాలంలో అమలు చేసిన 80% సబ్సిడీ రుణాలను కూడా దాదాపుగా నిలిపివేశారని ఆరోపించారు. మైనారిటీలకు కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించడంతో పాటు, ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం వద్ద డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం. ఏ మొయిజ్,సయ్యద్ సర్వర్ హుస్సేన్, ఎం.డి అక్రమ్ అబ్దుల్ రజాక్,ఎం. డి తాహెర్,ఎం.డి అజీజ్ (అతీక్) ఎం. డి సూర్జీల్,ఎం. డి ఇక్రమ్,ఎం.డి అహ్మద్ కమ్మర్పల్లి మహబూబ్,షాహీద్, ఫయాజ్, ఇఫ్తికార్,సల్లవుద్దీన్,మిస్బా హరున్ బాబా,యూసుఫ్, అజీజ్,యాసిన్,అక్తర్,జైనోద్దీన్, మునీర్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.





# భూపాలపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ ఆకస్మిక తనిఖీ

## అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లిలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా, పారదర్శకంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ (లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగావినియోగదారులకు అందిస్తున్న సేవలు, పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, అమ్మకాల విధానం, భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించి, వినియోగదారులకు సమయానికి సరఫరా అందేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రజలు సామాజిక మాధ్యమంలో ప్రచారం అవుతున్న వదంతులను నమ్మవద్దని, అవసరానికి అనుగుణంగా మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ కంపెనీలు ఇండెంట్ల ఆధారంగా నిరంతర సరఫరా కొనసాగిస్తున్నాయని వెల్లడించారు. వదంతుల నేపథ్యంలో ఎవరైనా అక్రమంగా నిల్వలు చేయడం లేదా అక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపడితే, వారిపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం కలెక్టర్ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా నిత్యవసర సరఫరాలపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ధరల బోర్డులు, నిల్వ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, వినియోగదారులతో వినయంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఆయిల్ కంపెనీల గైడ్‌లైన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ, తగినంత స్టాక్ నిల్వ ఉంచి, సమయానికి ఇండెంట్లు పెట్టాలని సూచించారు. ఈ తనిఖీలో పౌర సరఫరాల అధికారి శరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగులను ఒకే తాటి మీద కు తీసుకొస్తాం

## ఉద్యోగులందరి తో మున్సిపల్ ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేస్తాం. సుమారు 1200 మంది ఉద్యోగులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం. ఖమ్మం కార్పొరేషన్ లో కార్పొరేటర్ల కొందరి ఏక పక్ష ధోరణి ని అడ్డుకుంటాం. ఖమ్మం జిల్లా లోని అన్ని ఉద్యోగ సంఘాల మద్దతు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు. ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** టి ఎన్ జి ఓ కార్యాలయం లో ఖమ్మం కార్పొరేషన్ లోని ముఖ్య నాయకులు తో జేఏసీ ఏర్పాటు కి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గుంటుపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టి ఎన్ జి ఓ కార్యాలయం లొ ఖమ్మం కార్పొరేషన్ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ముఖ్య ఉద్యోగ నేతల తో జేఏసీ కి సంబంధించిన అంశాల పై చర్చించడం జరిగింది. ఇటీవల నిర్దిష్ట అభియోగం లేకుండా ఒక ఉద్యోగిని సరెండర్ చేయాలన్న కార్పొరేటర్ ల తీర్మానాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకించారు. చాలా మంది కార్పొరేటర్ లు మాకు విషయం చెప్పకుండా తీర్మాన కాపీ ల మీద సంతకాలు సేకరించారని ఉద్యోగ సంఘాల నేతల వద్ద చెప్పారని ఇదే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఉద్యోగ సంఘాల నేతలు తెలియ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న సుమారు 1200 మంది ఉద్యోగుల తో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేసి ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం ఒక వేదిక ను ఏర్పాటు చేయడానికి ఈ రోజు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్,టీజీవో కార్యదర్శి వేలాద్రి ,టి ఎన్ జి ఓ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్,నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు బిక్కు, రమణ,టి ఎన్ జి ఓ ఖమ్మం పట్టణ అధ్యక్షులు ప్రభాకర చారి,మున్సిపల్ ఉద్యోగుల ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగుల నాల్గోవ సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు , వెంకట లక్ష్మి .బుర్రి నాగేశ్వర రావు ,హేమంత్,కవిత.రవీందర్,నాగరాజు,వసంత,ప్రేమ్ రెడ్డి ,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు .







# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జీవన్ రెడ్డి ఆరోపణలు సత్యదూరం

## కేసీఆర్ రాక్షసపాలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. వేం నరేందర్ రెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగానే ఏఐసిసి రాజ్య సభ ఇచ్చింది. జీవన్ రెడ్డి విజ్ఞతతో మాట్లాడాలి. విలేకరుల సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,వేం నరేందర్ లపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆర్ అండ్ బి బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ జీవనం గడిపిన జీవన్ రెడ్డి పట్ల ప్రగాఢ సానుభూతి ఉందని, అదేవిధంగా వెళ్ళిపోతున్నందుకు బాధగా కూడా ఉందని అన్నారు. జీవనరెడ్డి ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, తన అవసరాల కోసం పార్టీని వీడుతూ పార్టీ నుండి బయటికి వెళ్లే ముందు ఎవరిపైనైనా అబండాలు వేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఆయన చేసే వాక్యాలను ఖండిస్తున్నామన్నారు. కెసిఆర్ రాక్షస పాలన తెరదింపి ఇందిరమ్మ ప్రజాపాలనను నాంది పలికిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అటువంటి వ్యక్తి పైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ఆలోచనలతో సీనియర్ నాయకులైన మీకు ఏఐసీసీ నిజామాబాద్ పార్లమెంట్ టికెట్ ఇవ్వండి జరిగిందని, వేరే పార్టీ నుండి వచ్చిన వ్యక్తులకు అందలం ఎక్కిస్తున్నారన్న మీ మాట ఏఐసీసీ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ముఖ్యమంత్రి గాని, మహేష్ కుమార్ గౌడ్ ముందుకు వెళ్తారని మీకు తెలియనిదా అని అన్నారు. ఈ జిల్లాలో పది సంవత్సరాలుగా కష్టపడుతున్న మేము ఈ సమస్య ఎదుర్కొంటున్నాం బాల్కొండ నియోజవర్గంలో పార్టీ చెప్పింది కాబట్టి వచ్చిన వారితో కలిసి ప్రయాణం చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ పార్టీ బలోపేతానికి గాని పార్టీ ఇబ్బందులు గురకకుండా మేము చేస్తున్న ప్రయత్నం మీకు తెలియనిది కాదు అని ప్రశ్నించారు. మీరు ఇక్కడ ఎంపీగా పోటీ చేసినప్పుడు బాల్కొండ నియోజకవర్గనికి ఈరావత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి లు రాకూడదు అని చెపింది మీరు కారణం అక్కడ వున్నా సునిల్ బహుశా ఆరోజు బతుకచ్చినోళ్లకు,ఇంట్లో పుట్టిన వారు అని గుర్తుకు రాలేదేమోని నేను భవిస్తున్న ఆ రోజే గుర్తించి ఉంటే మేము నిజంగా గర్వపడేవాళ్ళం కానీ సమస్య మీకు వచ్చినప్పుడు ఒకలా మాట్లాడడం మీ వయసుకు మీ విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి తో పోరాటం చేస్తున్న అనడం కంటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న అని ఉంటే గర్వ పడేవాళ్ళంమని, వేం నరేందర్ రెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 2017 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఈ పార్టీలో లోకి చాలామంది టికెట్స్ కోసం వస్తారు కానీ 2018, 2023లో కూడా టికెట్ ఇవ్వకున్న కాంగ్రెస్ పార్టీ ఉన్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసినటువంటి వ్యక్తి తొమ్మిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వ్యక్తి వేం నరేందర్ రెడ్డి అని,కాంగ్రెస్ ని గెలిపించడం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి అలాంటి వారిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చారు, ఎమ్మెల్సీ ముగియక ముందే ఎమ్మెల్యే టికెట్ ఓడిపోతే ఎంపీ టికెట్ ఇచ్చారు ఇంత కన్నా ఏ పార్టీ ఎం చేయగలదు అని మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,జగడం సుమన్, సాయి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అంకుశాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవితకు అరుదైన గౌరవం




## హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘన సన్మానం

**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామ నూతన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులకు అరుదైన గౌరవం దక్కింది. గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఆ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. బీసీ టైమ్స్ అండ్ బీసీ సమాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతనంగా అంకుశాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బీసీల ముద్దుబిడ్డ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులను మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మాజీ డిజిపి పూర్ణచందర్ రావు, సమాజ్ అధినేత సూర్యరావు, తొలి వెలుగు ఎడిటర్ రఘులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత-లింగమూర్తి దంపతులు మాట్లాడారు. ప్రజాసేవ చేసేందుకు తాము రాజకీయ రంగ ప్రవేశం చేశామని, తమను సన్మానించి..రాజకీయంగా ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# పులి దాడిలో చనిపోయిన దూడకు నష్టపరిహారం



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఈ నెల 20తారీకున మర్రివీడు గ్రామంలో కొనుసూరి రాంబాబు (తండ్రి నాగన్న) కు చెందిన గేదె దూడ పులి దాడిలో మృతి చెందినది. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు స్పందించి, బాధితునికి తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు చొరవతో బాధితునికి రూ18వేల రూపాయలు నష్టపరిహారం మంజూరు చేయబడింది. ఈ నష్టపరిహారాన్ని గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా డీడీ రూపంలో బాధితుడికి అందజేయడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులి దాడులతో రైతులు,పశువుల యజమానులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.దుర్గారామ్ ప్రసాద్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎమ్.జాన్సన్,అటవీ శాఖ సిబ్బంది,కంబాలపాలెం గ్రామ ఎంపీటీసీ కొప్పుశెట్టి సూరిబాబు,నాయకులు బుజ్జి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు సమస్యలపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్ పులిమామిడి మమత



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** 2026 - 27 సంవత్సరానికి ఆదాయ వ్యయాలకు సంబంధించిన బడ్జెట్ ను సమర్పించడానికి గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరిచారని పులిమామిడి మమత అన్నారు. డ్రైనేజీ రోడ్లు నీటి సమస్యలతో వార్డులోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధుల వినియోగం జరగాలని అనవసరమైన ప్రతిపాదనలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని అన్నారు. రేజింతల్ గ్రామ శివారులో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో స్టేడియం తొందరగా ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి కొరత రాకుండా చూడాలని అధికారులను కోరారు. విజ్ఞప్తులు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అమలు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని పలువురు కౌన్సిలర్లు అన్నట్లు పులిమామిడి మమత తెలిపారు. ఇట్టి సమావేశంలో తోటి కౌన్సిలర్లు పాల్గొన్నట్లు ఆమె అన్నారు.

# ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత ఉప సర్పంచ్ బుడగం రాము మరియు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్





**విజేత,, పినపాక :** కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ సెంటర్‌లో వేసవికాలం ప్రారంభమవడంతో ప్రజలు, ప్రయాణికులు దాహంతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత , ఉప సర్పంచ్ బుడగం రాము మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు, ముఖ్యంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని,ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం మా బాధ్యతగా భావిస్తున్నాము.. ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జలగం కృష్ణ , స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు , గ్రామస్తులు మహిళలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పార్లమెంటరీ విధానాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడమే లక్ష్యం




**విజేత గజ్వేల్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తిలో బుధవారం విద్యార్థులతో మాక్ పార్లమెంటును నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పార్లమెంటరీ విధానాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గా కావ్య ప్రధానమంత్రిగా శ్వేత విద్యాశాఖ మంత్రిగా అర్చన ఆర్థిక మంత్రిగా వైష్ణవి ప్రతిపక్ష నేతగా మనోహర్ పాత్రలు పోషించారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకి అధికారపక్షం నేతలు దీటుగా సమాధానాలు ఇవ్వడంతో సభలో ఉత్సాహభరిత వాతావరణంనెలకొంది. పలు సమకాలీన సమస్యలపై వాడివేడిగా చర్చలు జరగడం అందరిని ఆకట్టుకుంది .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ లతీ సైదా ,సీనియర్ ఉపాధ్యాయులు నరోత్తం రెడ్డి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సంతోష తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివంపేట మండల ప్రజలకుశ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

## తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!





**విజేత,శివంపేట :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శివంపేట మండల ప్రజలకు,మండల ఆపద్బాంధవుడు,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక!

## అందరూ ఆహ్వానితులే గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్!!






**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక జరుగుతుందని గ్రామ పురోహితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ,శాస్త్రుల వామన శర్మ మరియు స్థానిక శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి అని అందులో భాగంగా ముందుగా బలి ప్రధానం, గురుపూజ, గోపూజ స్వామివారికి అభిషేకం, శ్రీ రామ మూలమంత్ర వాహనం పూర్ణాహుతి ఉంటుందని, సాయంత్రం ఐదు గంటలకు కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, కావున కోదండ రామస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ఇసుగారి మల్లేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవ ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు కోదండరామస్వామి భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీరామ నవమి సందర్భంగా రామ్ మందిర్, రామాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్







**విజేత,సంగారెడ్డి ప్రతినిధి:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి ఓల్డ్ బస్ స్టేషన్ వద్ద గల రామాలయం గుడిని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రామాలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పార్కింగ్, క్యూ లైన్లు సదుపాయం వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని సమీక్షించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని రామాలయాలలో భక్తుల భద్రత కోసం కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంటుందని, పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించి, క్యూలైన్లలో క్రమశిక్షణ పాటిస్తూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బషీరాబాద్ హనుమాన్ దేవాలయానికి వంట పాత్రలు విరాళం



**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ఫంక్షన్ హాల్ కు గురువారం కీ.శే. శ్రీ. జి,బాలకిషన్ తోతల జ్ఞాపకార్థం భార్య శాంతా భాయి తోతల మరియు కుమారులు ఓం ప్రకాష్ తోతల,గోపాల్ దాస్ తోతల, శ్యాంసుందర్ తోతల,రాజు తోతల 1,లక్ష రూపాయల విలువజేసే వంట పాత్రలు అందజేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

మా తండ్రి కీ.శే. శ్రీ. జి,బాలకిషన్ తోతల జ్ఞాపకార్థం నలుగురికి ఉపయోగపడేలా హనుమాన్ దేవాలయం ఫంక్షన్ హాల్ కు (వంట బోగోనిలు, స్టవ్, టేబులు,మొదలగు సామానులు) దేవాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ శాశ్వత ధర్మకర్త యం.నారాయణ రావు మరియు మహరాజ్ మాజీ,ఎమ్మెల్యే విరాళం అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలి

## విలువలతో కూడిన విద్య రేపటి పౌరుల తీర్చిదిద్దడం.

## చేవెళ్ల ఎంఈఓ ఎల్. పురం దాస్

## చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి




**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లవి కిడ్స్ స్కూల్ ఆవరణంలో బుధవారం రాత్రి విద్యార్థులతో వాసుదేవ కుటుంబకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంఈఓ ఎల్. పురం దాస్, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డిపాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. ఎంఈఓ పురం దాస్ మాట్లాడుతూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి 'పల్లవి కిడ్స్ స్కూల్' కృషి అభినందనీయం అని ఎంఈఓ అన్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో పల్లవి కిడ్స్ స్కూల్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని మండల విద్యాధికారి కొనియాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక పఠనమే కాకుండా, క్రీడలు, కళలు,సాంకేతిక పరిజ్ఞానంపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పల్లవి కిడ్స్ స్కూల్ యాజమాన్యం అనుసరిస్తు త్న బోధనా పద్ధతులు, క్రమశిక్షణతో కూడిన వాతావరణం విద్యార్థుల భవిష్యత్తుకు ఎదుగుదల పడుతుందన్నారు. చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాసుదేవ కుటుంబకం అనే పేరుతో విద్యార్థులకు మంచి ఒక ఆనందాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టడం ఒక మొదటి దిశగా మారుతుంది. పల్లవి కిడ్స్ స్కూల్ ప్రకృతి ద్వారా విద్యార్థులకు ఒక మంచి ఆలోచనలు కలిగి ఉండాలని అన్నారు. అలాగే కేవలం పాఠశాలలే కాకుండా, తల్లిదండ్రులు కూడా పిల్లల ఎదుగుదలలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ, మున్సిపల్ చైర్మన్,చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బరీరా ఖాతూన్,కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ క్రాంతి కుమార్, నవాజ రెడ్డి, మనోహర్ రెడ్డి, శేఖర్, ఆంజనేయులు, మాణిక్యం, గోపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ ఆంజనేయస్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మూలమంత్ర సహిత రుద్ర హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, ప్రేమ్ కిషోర్ పాండే ,సర్పంచ్ సోమల వెంకటేశం, ఆలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం సీతారాముల స్వామివారికి పంచామృత అభిషేకాలు, మధ్యాహ్నం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ,రాత్రికి స్వామివారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వామి వారి కళ్యాణం లో భక్తులందరూ సాంప్రదాయ దుస్తులతో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు

# దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై కలెక్టర్ సమీక్ష




**విజేత నల్లబెల్లి :** దేవాదుల జె. చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి, వర్ధన్నపేట, నల్లబెల్లి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, ముందస్తు నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రాజెక్ట్ అమలు సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా భూసేకరణ పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, ఆర్డీఓలు సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో పరామర్శలు, సంవత్సరికం కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**విజేత నల్లబెల్లి :** మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన పరామర్శలు, సంవత్సరికం కార్యక్రమాలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి హాజరై బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.నల్లబెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెద్దబోయిన బిక్షపతి తండ్రి పెద్దబోయిన ఎర్ర ఓదెలు సంవత్సరికం కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొన్నారు.అలాగే, మండలంలోని పున్నం ప్రశాంత్ అమ్మమ్మ పున్నం పెద్ద కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, సర్పంచులు ఉట్కూరి అశోక్, మచ్చిక రవి, పాక్స్ మాజీ చైర్మన్ ఉప్పుల మొగిలి, ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పెద్దబోయిన రాజన్న, బత్తిని బిక్షపతి, నానెబోయిన ఓదెలు, పొన్నం రవి, కక్కెర్ల భాస్కర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి హనుమాన్ జయంతి జరుపుకోవాలి

## పోలీస్ కమిషనర్ సాయిచైతన్య






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి, :** నిజామాబాద్ జిల్లాలో శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. గురువారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో సీపీ సాయి చైతన్య శ్రీరామనవమి, హనుమాన్ జయంతి శోభాయాత్ర పురస్కరించుకుని ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాటించవలసిన నియమ నిబంధనలుపై చర్చించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవాలని ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి ఉందని, అదే రూట్ లో నిర్వహించాలని కొత్త రూట్ లకు అనుమతి ఎలాంటిది లేదన్నారు. నిర్వాహకులు తప్పనిసరి వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, వారికి ముందుగానే ర్యాలీకి సంబంధించినటువంటి సూచనలు తెలుపుతామన్నారు. డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని, డ్రోన్లు వాడకం పూర్తిగా నిషేధమన్నారు.ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు సలహాలకు సీపీ సమాదానాలు అందించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) బస్వారెడ్డి , నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు , ఎస్సైలు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ , ఆర్య సమాజ్ , హిందు వాహిని , ఏబీవీపీ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుపై కీలక అప్డేట్.. కొత్త యాప్‌లో మొబైల్ నెంబర్,అడ్రస్ అప్డేట్ మరింత ఈజీ.. ఎలానో చూడండి




కేంద్ర ప్రభుత్వం బుధవారం కొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. ఇందులో అనేక కొత్త ఫీచర్లు ఉన్నాయి. మీ కుటుంబసభ్యుల వివరాలు అన్నీ ఒకేచోట ఉండటంతో పాటు బయోమెట్రిక్ వివరాలను లాక్, అన్ లాక్ చేసుకోవచ్చు. ఈ యాప్ ఎలా ఉపయోగించాలో చూద్దాం. యూఐడీఏఐ కొత్త ఆధార్ యాప్‌ను జనవరి 28వ తేదీన అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆధార్ పేరుతో ఈ యాప్‌ను ప్రవేశపెట్టింది. గతంలోనే ఈ యాప్ తీసుకురాగా.. ఇప్పుడు పూర్తి స్థాయి వెర్షన్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ పూర్తి స్థాయి వెర్షన్‌లో అనేక కొత్త ఫీచర్లు జోడించారు. దీంతో ఆధార్ వినియోగదారలు మరింత సురక్షితంగా, సులభంగా ఆధార్ సేవలను ఉపయోగించుకోవచ్చు. ఆధార్‌కు మరింత భద్రత పెరగనుంది. ఇందులోని ఫీచర్లు ఏంటి.. ఎలా వాడాలి అనే విషయాన్ని చూద్దాం.

**ఎలా వాడాలంటే..**

–గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లండి –ఆధార్ అని సెర్చ్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి –మొబైల్ మోనూలోకి వెళ్లి యాప్‌ను క్లిక్ చేయండి –కెమెరా, ఎస్ఎంఎస్, కాల్స్‌కు అనుమతులు ఇవ్వండి –ఇక ఫొటోలు, వీడియోలు రికార్డ్ చేయాలంటే ఫొటోలు, వీడియోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది –ఇక నోటిఫికేషన్స్ అందుకోవాలంటే నోటిఫికేషన్స్ వచ్చేలా అనుమతి ఇవ్వండి –ఇక కాల్స్, మెస్సేజ్‌లు చేయడానికి కూడా అనుమతి ఇవ్వండి –ఆ తర్వాత మీ ఆధార్ నెంటర్ ఎంటర్ చేసి కన్ఫామ్‌పై క్లిక్ చేయండి –ఆ తర్వాత టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను ఓకే చేయండి –ఇక మీ మొబైల్‌లో రెండు నెంబర్లు ఉంటే ఏ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయాలనే ఆప్షన్ ఎంచుకోండి –ఆ తర్వాత ఓటీపీని ఎంటర్ చేసి నెక్ట్స్ స్టెప్‌కు వెళ్లండి –ఇక ఫేస్ అథెంటిఫికేషన్ ప్రాసెస్ పూర్తి చేయండి –కళ్లద్దాలు ఉంటే తీసివేసి వెలుతురు చుట్టూ బాగుండేలా చూసుకోండి. –ఆ తర్వాత పర్సనల్ పిన్‌ను నెంబర్లను ఎంటర్ చేసి పాస్‌వర్డ్ సెట్ చేసుకోండి

**ఫీచర్లు ఇవే..**

మీ కుటుంబసభ్యుల ఆధార్ కార్డులను యాడ్ చేయాలంటే.. టాప్‌లో యాడ్ ఆప్షన్‌ను ఎంచుకోండి. మీ కుటుంబసభ్యుల ఆధార్ కార్డులను యాడ్ చేయండి. దీంతో మీ ఫ్యామిలీ ఆధార్ కార్డులన్నీ ఒకేచోట ఉంటాయి. దీని వల్ల ఎప్పుడైనా అసవరమైనప్పుడు పని సులువు అవుతుంది. ఇక సెలక్టివ్ షేర్ ఆప్షన్ క్లిక్ చేస్తే మీరు ఆధార్‌కు సంబంధించి ఏ వివరాలు అయితే షేర్ చేయాలనుకుంటున్నారో అవే ఇతరులతో పంచుకోవచ్చు.

# ధురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు



దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారుస్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్కీరత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది.

# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷హజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్‌ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

------------




# వివక్ అగ్నిహోత్రి మూవీ... ఆపరేషన్ సిందూర్



'ది కాశ్మీర్ ÷ల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ-సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో,

సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు

# రణ్‌వీర్ తదుపరి చిత్రంపై ఆసక్తి



'ధురంధర్ 2' బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ స్పై థ్రిల్లర్.. టూ థౌజండ్ క్రోర్ దిశగా దూసుకెళుతోంది. ఈ మూవీ గ్రాండ్ సక్సెస్ తర్వాత రణవీర్ సింగ్ తదుపరి ఏ మూవీ చేయబోతున్నాడన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ధురంధర్ ఊహించని హిట్

తర్వాత పర్హాన్ అక్తర్‌కు హ్యాండిచ్చాడు గల్లీబాయ్. 'డాన్ 3' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు సౌత్ దర్శకులు ప్రశాంత్ వర్మ, బాసిల్ జోసెఫ్‌తో కొంత కాలం ట్రావెల్ చేసి.. వాళ్ల టైం, ఎనర్జీని వేస్ట్ చేయించి తర్వాత గుడ్ బై చెప్పిన ఎక్స్‌పీరియన్స్ ఈ హీరోది. బోయపాటి శీను, ఎస్ శంకర్ కూడా రణవీర్ సింగ్‌ను సెట్ చేసేందుకు ట్రై చేస్తున్నారట. కానీ రణవీర్ మాత్రం ఓ బాలీవుడ్ దర్శకుడికి కమిటయ్యాడని తెలుస్తోంది.

రణవీర్ నెక్ట్స్ జాంబిస్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. స్కామ్ 1992 అసిస్టెంట్ డైరెక్టర్, లూటేరే సిరీస్ తెరకెక్కించిన జై మెహతా ఈ సినిమాను దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రళయ్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. లోకతో పాపులారిటీ సంపాదించుకున్న కళ్యాణి ప్రియదర్శన్.. రణవీర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతోందట. జులై లేదా ఆగస్టు నుంచి ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని బీటౌన్ టాక్.

# తెరపైకి మరో రామాయణ కావ్యం




భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు



'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ గా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి



తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com